Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in


Head Office : Flat No. 208, Ramya Residency
Ambedkar Nagar, Arilova, Visakhapatnam-530 040
Andhra Pradesh, India.

RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 20 & 21 | ఎడిటర్ : వై.కనకరాజు | 2011 జూన్ 1-30 | పేజీలు : 16 | ₹ : 10/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




★ మహోన్నతుడైన దేవుడు మానవుల రాజ్యములలో ఏలుచు, ఎవరిని స్థాపింపగోరునో వారిని స్థాపించునని...

లోకంలో ప్రజాప్రయోజనాలకై పాటుపడి సాధించిన వారినెందరినో ఉన్నతులుగా గుర్తిస్తాం. వారి జీవితాలను పాఠ్యాంశాలుగా బోధింపజేస్తున్నారు. ఇదే కోవలో ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి ఆలోచించినా, తెలుసుకున్నా, ఆయన మనకు 'మహోన్నతుని'గా అగుపిస్తారు.

నేటి వరకు ప్రపంచంలో ఉన్నతమైన వారిగా గుర్తించబడిన అనేకులలో ప్రభువైన యేసుక్రీస్తుదొక

2లో

## స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నికలో సత్తాచూపిన కాంగ్రెస్

- జగన్‌కు చెక్ చెప్పిన కిరణ్
- మ్యాచ్ ఫిక్సింగ్ - వైయస్సార్ కాంగ్రెస్
- రాజ్‌భవన్‌లో గవర్నర్ ఎదుట ఎమ్మెల్యేలతో బలాన్ని ప్రదర్శిస్తాం.. మీరు రఢీనా? అంటూ ఘాటుగా స్పందించిన టీడిపి
- కాంగ్రెస్‌కు ఎదుర్లేదన్నదే స్పష్టమైంది.

## మాటకు కట్టుబడ్డ వైయస్ వివేకానందరెడ్డి



వైయస్ వివేకా తానన్నట్లుగానే మాటమీద నిలబడ్డారు... మాటకు తానిచ్చే విలువ ఏపాటిదో స్పష్టంగా ఎన్నికల్లో ఓడితే తాను తదుపరి అవకాశమున్న గవర్నర్ కోటాలో కూడా ఎమ్మెల్సీగా ఎన్నికయ్యేందుకు ఇష్టపడుటలేదన్నారు. ఆమాటను ఆయన నిలబెట్టుకుని రాజకీయ జీవితంలో తానెంత నిజాయితీగా ఉన్నారో చూపారు. "నీ మాట అవునంటే అవును, కాదంటే కాదు అన్నట్లు ఉండాలని యేసుక్రీస్తు చెప్పిన మాటను తన జీవితంలో చూపిన క్రైస్తవ రాజకీయవేత్త వైయస్ వివేకానందరెడ్డి అనుట అతిశయోక్తి కాదన్నది క్రైస్తవనాయక, విశ్వాసుల్లో అనేకుల అభిప్రాయం.

**N**orth **E**ast **W**est **S**outh




## చేస్తున్నారు.. చెప్పుకోలేకున్నారు!



అవును, ముఖ్యమంత్రి కిరణకుమార్ రెడ్డి మునుపటి కంటే ఎక్కువగానే కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. వాటిని ప్రజలకు చేరవేసే పరిస్థితే లేదు. ఈ పరిస్థితిని రాష్ట్రప్రభుత్వం తక్షణం అధిగమించాలి. లేకుంటే భవిష్యత్‌లో గడ్డుకాలం ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు చేరవేయుటలో 20 సూత్రాల పథకం ఛైర్మన్ తులసిరెడ్డి, మంత్రి సునీతా లక్ష్మారెడ్డిలు టివి చర్చలు ద్వారా కొంత సఫలీకృతులయ్యారు. మంత్రులందరు సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్ర చిత్తశుద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అప్పుడే ద్వితీయ, తృతీయ శ్రేణి కేడర్లో ఊపొస్తుంది. రాబోయే కాలంలో కాంగ్రెస్‌కు మరలా అదే జీవం పోస్తుందన్నది విశ్లేషకుల్లో దొర్లుతున్న ప్రధానాంశం.

### నిజమేకదా!

పారిశ్రామికంగా... ఆర్థికంగా దేశం దూసుకెళ్లడమే ముఖ్యం కాదు. నా దేశప్రజలు 'ఎంత సంతోషంగా' ఉన్నారన్నదే నాకు ప్రధానమన్నారు భూటన్ రాజు వాంగ్ చుక్.


## వైయస్సార్ కాంగ్రెస్.. సా..గుతున్న ఓదార్పు

### జగన్ మరలా మొదలెట్టారు ఓదార్పు యాత్ర



ఈసారి వంతు విజయనగరం, అనంతపురం జిల్లాలు. ఓ పక్క రకరకాల దీక్షలు. మరోపక్క యథాలాపంగా ఓదార్పు యాత్ర. ఇదీ వైయస్సార్ కాంగ్రెస్ ఆచరణ. తగినంత బలం లేదని ఒప్పుకుంటూనే తెదేపాను అవిశ్వాసం పెట్టమంటున్నారు. అవిశ్వాసానికి జగన్ చెప్పిన సంఖ్య ఆయనకున్న అవగాహనను చెప్పకనే చెప్పిందన్నది తెదేపా వాదన. వైయస్సార్ విగ్రహాల ఏర్పాటు కోసమే యాత్రన్న వారూ లేకపోలేదు. విగ్రహాలకు, ఆయన వెంట ఓదార్పులో పాల్గొన్న మందీమార్బలానికి అయ్యేఖర్చులే ఎక్కువన్న విమర్శ ఉండనే ఉంది. ఓదార్చ బడుతున్న కుటుంబాలకు కాసింత, హంగు ఆర్భాటాలకు కావల్సినంత ఖర్చు చేస్తున్నారన్న విమర్శలకు జగన్ జవాబుకై చూస్తున్నారెందరో!

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




(మొదటి పేజీ తరువాయి...)

ప్రత్యేకశైలి.

ఆయన లోకాన జన్మించుట మొదలుకొని సమాధి చేయబడి మూడవ దినాన తాను చెప్పినట్లుగా లేచిఅనేకులకు అగుపడి పరలోకానికి ఆరోహణమైన వరకు అన్ని ఆశ్చర్యకరంగా కనబడతాయి. వాటిని గూర్చి ఎందరో చరిత్రకారులు, పరిశోధకులు, విమర్శకులు తమకు తోచినవిధంగా వ్రాసారు. యేసు క్రీస్తుకు ముందు, తరువాత చరిత్రకారులు వ్రాసిన రాతలు బేరీజు వేసుకుంటూ సరిచూసి పరిశోధిస్తున్నవారు నేడు అధికంగానే కనబడుతున్నారు. ఎవరేం వ్రాసినా వాటన్నిటిని అధిగమించు రీతిలో బైబిలు ఉండి స్పష్టంగా తన ఆధిక్యతను నిరూపించుకుంటుందని బైబిలు పండితులు ఎందరో సాక్ష్యమిస్తున్నారు. బైబిలును బట్టి ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి సంపూర్ణంగా తెలుసుకుంటున్న వారు ఆయనకు సాక్షులుగా ఉంటూ క్రైస్తవులుగా పిలువబడుతున్నారు. వారందరికి ఆయన ''మహోన్నతుడు''గానే అగుపడతారు. బైబిలునందున్న ప్రభువు మాటలు, చేతలు విన్నవారికి చదువువారికి ఆశ్చర్యంగానే కనబడతాయనుటలో ఎటువంటి సందేహము లేదు. ఎందుకంటే అంతకుమునుపు గాని తరువాత గానీ అటువంటి ఉన్నతమైన మాటలు, చేతలు గలవారిగా చరిత్రలో మరెవ్వరూ గుర్తించబడలేదని సులువుగా తెలుస్తుంది. కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తును ఉన్నతునిగా భావించుట కంటే 'మహోన్నతుని'గానే భావించుటకు క్రైస్తవులు ఇష్టపడతారు. ఎందరో లోకాన ఉన్నతులవచ్చు గానీ మహోన్నతుడు ఒక్కరే! ఈ విషయంలో ప్రభువైన యేసుక్రీస్తు ఎందరో శకనిర్దేశకులను త్రోసిరాజని తన పేరున క్రీస్తుశకం ఏర్పరచుకున్న విధానం ఆలోచిస్తే ఆశ్చర్యం కలుగనిది ఎవరికి?!

ప్రపంచ ప్రజలందరు ఏకగ్రీవంగా క్రీస్తుశకం ఆమోదించుటలోనే ఆయన 'మహోన్నతత్వం' కనబడుతుంది.

అన్ని నామాల కంటే పై నామం మనందరి తండ్రియైన దేవుడాయనకు అనుగ్రహించాడన్న బైబిల్లో వ్రాయబడిన లేఖనం ఇవ్విధంగా నెరవేరిందని క్రైస్తవులు తలుస్తూ, దాన్ని ప్రవచన నెరవేర్పుగా భావిస్తారు.

ప్రపంచ చరిత్రను అవలోకిస్తే ఎన్నో శకాలు కనబడతాయి.. అవన్నీ మాయమైపోయాయి. నేడున్న 'క్రీస్తుశకం' అంతము లేనిదై కొనసాగవలసిందే గానీ దాన్ని మార్చుట అసాధ్యం. **యేసుక్రీస్తు చరిత్ర పురుషుడుకారని వాదించే వితండవాదులకు ఇదే సరైన సమాధానం ఇస్తుంది. చరిత్ర పురుషుడు కానప్పుడు అయనను శకపురుషుడిగా గౌరవించి ప్రపంచం తప్పుచేసిందా?** లోకం అంత వెర్రిదేం కాదు. ఎందర్నో పరిశీలించి ఉండొచ్చు. అందరినీ అధిగమించే మహోన్నత లక్షణాలు క్రీస్తులో కనబడుట వలననే చరిత్రను లెక్కించుటకు ఆయనను మధ్యవర్తి అనగా శకపురుషునిగా గౌరవించారు. **లోకాన జన్మించిన వారందరి జనన, మరణ దినాలు లెక్కించు క్రీస్తుశకం వల్ల ఆయన శకపురుషుడై అందరి కంటే 'మహోన్నతుడు'** అయ్యారు. ప్రభువైన యేసుక్రీస్తు జీవించుటలో ఎంతో పరిశుద్ధత కనబరిచారని బైబిలు సాక్ష్యమిస్తుంది. బైబిలు యేసుక్రీస్తుని గూర్చి సాక్ష్యమిచ్చినట్లు మరే గ్రంథమును మరెవ్వరి గూర్చి సాక్ష్య మివ్వకపోవుట ఒకింత ఆశ్చర్యమే!

యేసు మాటల్లో పరిశుద్ధత, చేతల్లో పరిశుద్ధత, బోధలో పరిశుద్ధతను బైబిలు స్పష్టీకరిస్తుంది.

ఏలా చూచినా యేసుక్రీస్తు జీవితం ప్రత్యేకంగా కనబడుతుంది.

యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరించిన క్రైస్తవులెందరో తమ జీవితాలలో మార్పును లోకానికి స్పష్టంగా కనబరుస్తూ సాక్షులుగా జీవిస్తున్నారు.

అంతెందుకు, మన దేశంలో గొప్ప నాయకునిగా పేరొందిన గాంధీజీ పలికిన, బహుప్రాచుర్యంలో వున్న "నీ కుడి చెంప మీద కొడితే ఎడమ చెంప చూపించు'' అన్నమాట యేసు పలికినదని ఎందరికి తెలుసు? తాను జీవించిన దినాల్లో అనగా నేటికి సుమారు 19 వందల సంవత్సరాలకు పూర్వమే ప్రభువైన యేసుక్రీస్తు పలికినట్లు బైబిలుర సాక్ష్యమిస్తుంది. సత్యాగ్రహమును గాంధీజీ లోకానికి పరిచయంజేసినట్లు మనం భావిస్తున్నాం.

9లో...



- ✱ విశ్వాసులు లోకానికి ఉప్పుగా ఉండాలి గానీ ముప్పుగా ఉండరాదు.
- ✱ యేసూ! ఎందుకు నా ఊసు అనుకుంటూ లోకము పొందుతుంది గొప్ప లాసు.
- ✱ యేసు బోధలు పోగొట్టును నీ బాధలు.
- ✱ దేవునితో చేయు చెలిమి - ఆయన నీ కిస్తాడు కలిమి - చేయకుంటే వస్తుంది లేమి.
- ✱ నాడు నీ జీవితము మలినము - మరి చెయ్యకు దానిని లోకములో విలీనము.
- ✱ దేవుడు సిరిసంపదలు మనకిచ్చేది అనుభవించుటకు గానీ అతిశయించుటకు కాదు.
- ✱ కలిమి కావాలంటే ఇబ్బంది కొలిమిలో పడాలి. (ఇబ్బంది కొలిమిలో పడేవాడే కలిమిని పొందగలడు).
- ✱ సేవచేయుటకు ముందుకు ఉరకాలి - దుష్ట శక్తులను వదలకుండా నరకాలి. సేవచేయుటకు ప్రతి రోజు రావాలి INSPIRE లేదా అవుతుంది అది EXPIRE.
- ✱ దేవుని సన్నిధికి రావడానికి చెప్పకు సాకు - చివరికది నీ జీవితానికి అవుతుంది పెద్ద షాక్ - గనుక PRETEND నుండి ATTEND అవ్వాలి.
- ✱ సరియైనదిగా రావాలి నీ VISION - కాకుంటే అది అవుతుంది POISON.
- ✱ YOUR HEART IS YOUR COURT.
- ✱ YOUR PRAYER IS YOUR LAWYER.
- ✱ దేవుడు తన సృష్టి అంతటిలో ఒక్క మానవుడ్నే కోరుకున్నాడు - మానవుడు సృష్టి అంతా తన సొంతమవ్వాలని కోరుకుంటున్నాడు.

పాస్టర్ డి. సోలోమోన్ రాజు (విశాఖ)

An Upgraded Episcopal Diocese and Public Religious Charitable Trust (I.T. Act 1882-Regd. No. 529/06) Registered Under Section 12 AA (1) (b) (i) of the Income Tax Act, 1961. Scheduled under part 1 Section 5 (1) part IV Sections 32, 33, 34, 37, and Part VI section 64 of the Indian Christian Marriage Act 1872. (15/1872) Constituted under the Christian clergy Rites and traditions.

BY LOVE SERVE ONE ANOTHER · INA DIOCESE · INDIA

INDIAN NATIONAL APOSTOLIC DIOCESE-INA-DIOCESE

# 7. Church Street, Ashok Nagar, Gudiyatham - 632 602.
Vellore District. TN. India.

INA డయాసిస్ వారి ద్వారా నిజముగా దైవసేవలో సంఘము ఉన్న దైవజనులకు భారతదేశ చట్ట ప్రకారం మీరే వివాహములు చేయుటకు EPISCOPAL అధికారము కల్పించబడును. మరియు Theological B.D. ట్రైనింగ్ చేయుటకు ప్రవేశము కల్పించబడును.

INAD ద్వారా వివాహ లైసెన్స్ కావలసినవారు :

1. 5 పాస్‌పోర్టు సైజు, 5 స్టాంప్ సైజు ఫొటోలు జతపరచవలెను.
2. ఐడెంటిటి కార్డు (రేషన్, డ్రైవింగ్, ఓటరు) ఏదో ఒకటి జతపరచవలెను.

వివరములకు, అప్లికేషన్ కొరకు అడ్రస్ :

రెవ. డా॥ జె. ప్రభుదాస్, INAD Oversear, అమరావతి ప్లాట్స్, చెంచుపేట, తెనాలి - 522 202. గుంటూరు జిల్లా. సెల్ : 9000393710

## రివైవల్ మీటింగ్స్, స్వేచ్ఛ, స్వస్థత సభలు, పండుగలు సువార్త ప్రకటించేందుకు ఇంతకన్నా మంచి పేర్లు దొరకవా?

ఇటువంటి పేర్లు ఎటువంటివారు పెడతారో వారికే అవి అవసరం. వారి సాక్ష్యాలు లోకంలో ఎలాంటివో గమనించండి. వెంటనే మీకు తెలిసిపోతుంది. తదుపరి మమ్మల్ని సంప్రదించండి. 'క్రైస్తవనాడు'లో వీటిపై ఓ మంచి ఆర్టికల్ వచ్చేందుకు మీరే కారణమవగలరు. -ఎడిటర్

క్రైస్తవుల్లో మూఢ భక్తి, వ్యక్తి ఆరాధన పోవాలి.
ఎవరే బోధలు చేసినా వినాలి. అవి అలాగున్నవా లేవాయని బైబిల్లో పరీక్షించాలి. అలా ఉంటేనే నమ్మాలి.
పిచ్చి గెంతులు, పిల్లి కూతలు, అర్థం పర్థం లేని మాటలు విడనాడాలి. -వైకియార్

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

Sahithi Jewellers

BODWIN COMPLEX, SHOP NO. : 6
D.NO. : 25-8-270, NEAR READING ROOM,
VISAKHAPATNAM -530 001
Phone : 0891-6588102, Mobile : 8019465576

### గమనిక

(6x15 cm మధ్యపేజీల్లో) క్రైస్తవనాడులో ప్రకటించుటకు కనీస ధర వెయ్యి రూపాయలు మాత్రమే! అందుకు అనుకూలమైన వారు మాత్రమే సంప్రదించగలరు. అనవసర చర్చలు, కాల యావన నియంత్రించుటకే ఈ విధంగా తెలియ జేస్తున్నాం. -ఎడిటర్

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

SAHITHI CERAMICS
ALL WALL & FLOOR TILES



SANITARY WARE
#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి: 5 సంచిక: 20 & 21 1-30 జూన్ 2011

★ ★ ★

# కారణం

★ నీతిమంతులకు జయము కలుగుట మహాఘనతకు **కారణము** మనిషి జీవితంలో చేసే ప్రతి పనికీ ఓ కారణముంటుంది. ఎందుకంటే మనిషే కారణజన్ముడు. పుట్టిన, పుడుతున్న ప్రతీవారి జన్మకు కారణముంది. అది తెలియనివారే అకారణంగా తమ జీవితాన్ని కడతేర్చుకుంటారు. జీవితం విలువైందన్నది అందరూ చెప్పేదే. కాని కొందరి జీవితాల్లో జరిగే అనూహ్య సంఘటనలు దాన్ని డామినేట్ చేస్తాయి. అందువల్లే జీవితానికి అర్ధాంతరంగా చేజేతులా ముగింపు ఇచ్చుకుంటున్నారు. ఇది ఎంతో బాధాకరం. అట్టి దుర్భర క్షణాల్లో ఒకింత మానసిక ధైర్యం వహిస్తే చాలు. లేదా ధైర్యం చెప్పేవారైనా ఉండాలి. ఉంటే చనిపోవాలన్న కోరిక చచ్చిపోతుంది. మంచి జీవితం పొందేందుకు అవకాశముంటుంది. అలాంటి వారెందరో కలరు. అట్టివారి జీవితాలను తరచి చూస్తే చాలు. నూతనోత్తేజంతో జీవితంలో ముందడుగు వేయొచ్చు. పుట్టిన వారందరూ తమ జీవితం దైవ ప్రాసాదితమైందని ఎరగాలి. ఒకసారి పోతే మరి తిరిగిరానిదీ జీవితమని ఎరగాలి. అప్పుడే జన్మకు గల కారణం ఏంటో అన్వేషించగలరు. ఆ అన్వేషణే అనేక అద్భుతాలకు నిలయమౌతుంది. సమాజంలో నాకంటూ ఓ సాక్ష్యం ఉండాలన్న కోరికను పుట్టిస్తుంది. ఆ కోరికను సిద్ధింపజేస్తూ చరిత్ర ఒక పేజీనిస్తుంది. ఆ పేజి తన వారికే గాక భావితరాలకు మార్గదర్శిని అవుతుంది. ఇతరులను పురిగొల్పేందుకు మన జీవితం ఓ కారణమవాలి . ఆ కారణం అనేకులచే సత్క్రియలు చేయించేదిగా ఉండాలి. అపుడే మన జన్మకు సార్ధకతుంటుంది. అప్పుడే జీవితంలో ఎదిగేందుకు వేసిన ప్రతి అడుగుకు 'కారణం' ఏంటో చెప్పగలం. ఆ కారణమే నన్నింత వానిగా మలచిందనీ చెప్పగలం. మన బ్రతుకులో చేస్తున్న ప్రతి పనికి ఓ కారణముండాలి. ఆ కారణం మంచివైపు అనేకుల్ని పయనింపజేయగలగాలి.

★ నీతిమంతులు ప్రబలినప్పుడు ప్రజలు సంతోషింతురు.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 84

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



– వై.ఎల్. రవిరాజు

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

## అతి విలువైనది!?

**★ నిన్ను సృష్టించి గర్భములో నిన్ను నిర్మించి నీకు సహాయము చేయువాడైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.**

చాలా మంది ఈ ప్రశ్నకు తికమకపడకుండా వారి ఆలోచనకు సరిపోయే విధంగా రకరకాల పరికరాల పేర్లను చెప్తుంటారు. అవి లోకంలోనే అతి విలువైనవని చాలా వ్యయాలతో నిర్మించబడినవి చెబుతుంటారు కూడా. వాటి కోసం అనేకులు కష్టించి పనిచేసారని ఉపన్యాసాలు కూడా ఇచ్చేస్తుంటారు. ఆ ఉపన్యాసాలకు అనేకమంది ముగ్దులైపోతుంటారు. కాని అవి మనుష్యులు చేసినవేనని గ్రహించకపోగా, అవే లోకంలో గొప్పవని భ్రమపడుతుంటారు. ఇది కడుశోచనీయం. ఈ భూమ్మీద అనేక కట్టడాలు ఉన్నాయి. అవి కూడా మనుష్యులు నిర్మిచినవే. వాటిని ఆధారంగా చేసుకొని అధికవ్యయాలతో మరనేకమైనవి నిర్మిస్తున్నారుకూడా. ఉదాహరణకు మనం తరచుగా చూస్తున్న టెలివిజన్. ఇది పూర్వం ఎంతో గొప్ప పరికరమే. దాన్ని చూచి ఆశ్చర్యపోయేవారు. దాని ద్వారా ఎల్‌సిడిలు, ప్లాస్మాలు, ఎల్ఇడిలు ఇలా రకరకాలు తయారవుతున్నాయి. ఇంకా తయారవుతూనే ఉన్నాయి. వీటికి ఆధారం ఆ పాత టెలివిజనే. మనిషి చేసిన పరికరాలు కాబట్టే వాటిని మరలా వృద్ధిచేస్తూ రకరకాల మోడల్స్‌ను తయారు చేస్తున్నారు. ప్రపంచంలో విలువైన పరికరాలు ఉన్నా, వాటిని తలదన్నే పరికరాలు వస్తూనే ఉన్నాయి.

ఈ వివరణ బట్టి లోకంలో విలువైన పరికరం ఏంటో ఆలోచించి చెప్పండి? ఏంటీ ఇంకా ఆలోచిస్తున్నారా...? మరీ అంత ఆలోచనక్కర్లేదు... మన దేహమేనండి! కాదనగలరా? కాదనలేరు సుమా! ఎందుకంటే మానవ దేహం దేవుడు చేసినది గాబట్టి. మనిషి చేస్తున్న పరికరం మార్పు చెందుతుంది. మరలా దాన్ని అధిగమించే పరికరం కనుగొనబడుతుంది. కాని దేవుడు చేసిన ఈ మానవ దేహం మారనిది.. మార్పులేనిది. దాన్ని అధిగమించే మరో దేహాన్ని ఎవరైనా నిర్మించగలరా? నిర్మించలేరు! సరిగదా.. వెలకట్టలేరు కూడా. ఎందుకంటే దాని నిర్మాణకుడు దేవుడు కాబట్టి. మన దేహం దేవుని టెక్నాలజీ. దేవుడు చేసినవేవీ మనుష్యులు చేయలేరు. ఇది అక్షరసత్యం. ఈ సృష్టిలో దేవుడు చేసిన వాటిని మనుష్యులు చేయలేరన్నది ఎరగాలి. సృష్టిలో ఉన్న ప్రతి ప్రాణి, సూర్యచంద్రగ్రహనక్షత్రాలు దేవుడే చేసారు. దేవుడు చేసిన ఈ సృష్టిని ఉపయోగించుకుని మనుష్యులు పరికరాలను కనుగొంటున్నారే గాని వారి సొంతంగా ఏదీ తయారుచేయడం లేదు. ఇందునుబట్టి ఉన్నవాటినుండే మనిషి పరికరాలను తయారుచేస్తున్నాడేగాని తన సొంతంగా సృష్టించలేకున్నాడు. ఎందుకంటే మనిషికి ఉన్నవాటిని ఉపయోగించుకొని తయారు చేయడమే తెలుసు. సొంతంగా సృష్టించే శక్తి లేదు. ఇప్పుడు చెప్పండి ఈ లోకంలో ఉన్నవాటిలో విలువైనది మరియు ఎవరూ చేయలేనిది ఏంటో? మానవ దేహమే కదా! సూర్య,చంద్ర,నక్షత్ర,గ్రహ సముదాయాలు, పశుపక్ష్యాదులన్నీ మనకోసం చేయబడినవి.

అర్థమైంది కదా దేవుని సృష్టి ఎంత గొప్పదో. అలాంటి దేవుని ఎలా చూస్తున్నాం. ఆయనకు ఎంత విలువిస్తున్నాం. ఒకసారి ఆలోచించండి. మన మాటల్లోనే గాక ఆలోచనల్లో కూడా దేవునికి ఎంత వరకు అనుకూలంగా ఉంటున్నాయి? సరిచూచుకోవాలి.. లేకుంటే సరిచేసుకోవాలి. భూమ్మీద ఉన్న వారిలో దేవుని నమ్మిన వారే అధికం. అయితే వారు నమ్ముతున్నది నిజ దేవున్నా? లేక ఎవరికి వారే సృష్టించుకున్నవారినా? నిజదేవున్ని తెలియజేసే బాధ్యత క్రైస్తవులమైన మనకు మాత్రమే ఉందన్న బైబిలు మాటను గ్రహించాలి. గ్రహించి దాన్ని ఇతరులకు తెలియజేయాలి. అది మర్చిపోయి క్రైస్తవుల్లో ఎందరో జీవిస్తున్నారు. అలా చేయుట దేవునికి అనుకూలం కాదుసుమా! ఆలోచించి గ్రహించండి. ఆచరించండి.

# కృతజ్ఞతలు

హైద్రాబాద్‌లో మాకెంతో సహకరించిన వీరికి మా 'హృదయపూర్వక కృతజ్ఞతలు. మమ్మల్నెంతో ప్రేమించి ఆతిథ్యమిచ్చి, సంఘంలో వాక్యం పంచుకొనేందుకు అవకాశమిచ్చిన పాస్టర్ జాన్ దేవదాస్‌గార్కి, ముఖపరిచయం లేకున్నా కేవలం 'క్రైస్తవనాడు' పరిచయంతోనే తన వాహనాన్ని మాకిచ్చి సహకరించిన బ్రదర్ జెరోమ్ గార్కి, మాకు గత మూడేండ్లగా పరిచయస్థులై ఆతిథ్యమిచ్చిన పాస్టర్ జి.జాన్ గార్కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే గత మూడేండ్లనుంచి 'క్రైస్తవనాడు' పాఠకులైన పాస్టర్ నోబుల్ నిర్మల్ కుమార్ గారు అనూహ్యరీతిన కలిసారు. మాకెన్నో విధాల సహకరించారు. వారికీ మా కృతజ్ఞతలు తెలుపుతున్నాం. వీరంతా రాబోవు రోజుల్లో క్రైస్తవనాడు పరిచర్య మరింత విస్తరించేందుకు మాకన్ని విధాలా సహకరిస్తారని ఆశిస్తున్నాం. – బ్రదర్ 'క్రైస్తవనాడు' కనకరాజు.

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

**CHRISTAVANAADU** ON LINE A/C
Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ 200/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు తెలియజేయండి. మీరలా చేయుట వల్ల మొసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.

**ఫోన్స్: 9490266640, 9346960601.**

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్: వై.ఎల్. రవిరాజు

## విశ్వాసుల అభిప్రాయాల్లో...TV బోధకుల్లో వింతపోకడలు?

ఉండుండి పెద్దగా అరుస్తారు. వెంటనే చిన్నగా మాట్లాడతారు. ఇది ఎవరికీ వినబడదు. అరుపులు, పెడబొబ్బలు ఎందుకూ ఎవరికీ అర్థంకాదు. చూచేవారికి హాస్యాస్పదంగా, ఒకింత జుగుప్సాకరంగా ఉంటాయి. 'ఎవరైనా బోధించునప్పుడు దేవోక్తులు బోధించునట్లు ఉండవలెను' అని వాక్యం చెబుతుంది. దానర్థం ఈ అరుపులు, పెడబొబ్బలేనా? బోధకులే చెప్పాలి. అట్టి బోధకులు ఇకనైనా తమ బోధలో అటువంటి వింతపోకడలకు ముగింపుచెప్పాలి. ఇది విశ్వాసుల కోరిక. తదుపరి దినాల్లో అట్టి బోధకుల ఫోటోలతో సహా వారి తీరుతెన్నులను 'క్రైస్తవనాడు'లో ఇవ్వనున్నాం.




**జూన్ 10**

❖ క్రీ.పూ. 323 విశ్వవిజేత అలెగ్జాండర్ మరణం.

❖ క్రీ.శ. 1890 భారతదేశంలో ఆదివారాన్ని వారాంతపు సెలవు దినంగా ఆంగ్లేయులు ప్రకటించారు.

**జూన్ 13**

❖ క్రీ.శ. 1889లో మూడో సాలార్ జంగ్ మీర్ యూసఫ్ అలీఖాన్ జన్మదినం. నేటి సాలార్‌జంగ్ మ్యూజియంలోని పురాతన వస్తువులలో అత్యధికం అలీఖాన్ సేకరించినవే.

❖ క్రీ.శ. 1983 నాసా ప్రయోగించిన 'పయనీర్– 10' రోదసీనౌక నెప్ట్యూన్‌ను దాటి అవలకు ప్రయాణించింది. ఆవిధంగా.... సౌరవ్యవస్థను దాటి ప్రయాణించిన మొట్టమొదటి మానవ నిర్మిత వస్తువుగా చరిత్రలో నిలిచిపోయింది.

**జూన్ 14**

❖ క్రీ.శ. 1967లో చైనా మొట్టమొదటి హైడ్రోజన్ బాంబు ప్రయోగం చేసింది.

**జూన్ 15**

❖ క్రీ.శ. 1752లో విద్యుత్ ప్రవాహమే మెరుపని అమెరికన్ శాస్త్రవేత్త బెంజిమిన్ ఫ్రాంక్లిన్ తన సుప్రసిద్ధ గాలిపటం ప్రయోగం ద్వారా నిరూపించాడు.

**జూన్ 16**

❖ క్రీ.శ. 1858లో గ్వాలియర్ యుద్ధంలో ఝాన్సీ లక్ష్మీబాయి వీరమరణం. ఆమె అసలు పేరు మణికర్ణిక.

**జూన్ 18**

❖ క్రీ.శ. 1953లో ఈజిప్టులో రాచరికపాలన అంతమైంది. ఆ దేశాన్ని గణతంత్ర దేశంగా ప్రకటించారు.

**జూన్ 19**

❖ క్రీ.శ. 1862లో బానిసత్వాన్ని రద్దు చేస్తున్నట్టు అమెరికన్ కాంగ్రెస్ ప్రకటించింది.

❖ క్రీ.శ. 1966లో మహారాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్న 'శివసేన' పార్టీ స్థాపన.

**జూన్ 20**

❖ సంవత్సరంలో అత్యధిక సమయం పగలు ఉండే రోజు. అర్కిటిక్ ప్రాంతంలో ఈ రోజంతా వెలుగే ఉంటుంది.

❖ క్రీ.శ. 1948లో రాజాజీ మన దేశానికి మొదటి, చివరి గవర్నర్ జనరల్‌గా నియమితులయ్యారు.

**బైబిలుపై సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే కార్యాలయానికి ఓ ఉత్తరం వ్రాయండి. వాటికి జవాబులు క్రైస్తవనాడులో ఇస్తాం. తద్వారా ఆయా జవాబులు మీరు ఎరుగుటయే గాక మరనేకులు ఎరిగేందుకు మీరో కారణం కాగలరు.**

**మీ ఉత్తరాలు పంపవలసిన చిరునామా**

**క్రైస్తవనాడు పోస్ట్‌బాక్స్ నెం.- 2, విశాఖ - 40.**

## టీవి ఛానళ్ళలో బుర్రతక్కువ బోధలు..!

క్రైస్తవ టీవి ఛానళ్లలో ప్రసంగీకులు ఎవరికి చెబుతున్నారు? కొందరేమో అన్యులందరూ చూస్తున్నట్లు భ్రమపడుతూ యేసుని నమ్మండి అంటున్నారు. మరికొందరు దేవుడు చెప్పినట్లు చేస్తున్నారా? మీరు నిజక్రైస్తవులుగా ఉంటున్నారా? అంటూ క్రైస్తవులకు చెబుతున్నట్లు ప్రశ్నిస్తుంటారు. ఇంతకూ క్రైస్తవ ఛానళ్లను ఇతరులు ఆసక్తిగా చూస్తున్నారా? అన్నది ఎవరికీ పట్టదు. వీరి బోధలను ఇతరులెందుకు చూస్తారు? స్వాములు బోధిస్తున్నది మనలో ఎందరు చూస్తుంటారు? సాధారణంగా క్రైస్తవులు చూడరు. ఒకవేళ చూచినా వారు లేఖనాలయందు పరిపక్వత గలవారై యుంటారు. కాబట్టి క్రీస్తును విడువరు. అలాగే క్రైస్తవ బోధలను కూడా ఇతరుల్లో ఏ కొందరో చూచినా వారు వారి మతాలయందు పరిపక్వత గలవారై యుంటారు. మన బోధల్లో గల తప్పొప్పులను బేరీజు వేయుటకు చూస్తుండొచ్చు. అట్టివారు ఎట్టి పరిస్థితుల్లోను క్రీస్తును అంగీకరించరు. పరిస్థితులు ఇలా ఉంటే ఛానళ్లలో వేలాది రూపాయలు ఖర్చు చేస్తూ వీరు బోధించేది సువార్తా? బైబిలు జ్ఞానమా? లేక వీరి సొంతడబ్బానా? ఆలోచించాలి. ఒక సంవత్సరం పాటు ఛానళ్లకు చెల్లించే సొమ్ముతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది వీధుల్లో సువార్త ప్రకటించొచ్చు. ఇతరుల యొద్దకు వెళ్లి చెప్పేది సువార్త. ప్రభువు చేయమన్నది ఇదే.

## నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

### అంశం : మతమనే ముసుగులో మగ్గుతున్న క్రైస్తవ్యము

(ఆరవ భాగం)


పాస్టర్ కె. సుందర్ రాజు

2. క్రైస్తవ్యము నందు క్రైస్తవులు అనబడిరి కానీ, అది ఏదో ఒక దేశములో నామకరణే కాని భగవత్ ధ్యానం నందు దేవుడు ఎక్కడా లిఖితపూర్వకంగా మీరు క్రైస్తవులని చెప్పబడలేదు కదా. ఈ భక్తులకు ఇచ్చిన బిరుదులు గ్రంథములో పరిశుద్ధుల సమాజములనీ, దేవుని ప్రజలు అనీ వ్రాయబడి వున్నది. మంచి మార్గము, చెడ్డమార్గము అని ముద్రించబడినది కాని మతమని ఆ పరిశుద్ధ గ్రంథములో ఎక్కడా వ్రాయబడలేదు. మనస్సు మారినది కానీ మతమని ఎందుకు వాడాలి? మనదేశములో మన మీద ముద్రించబడినవి రెండు. 1. మతము కాని దానిని మతమని చెప్పటం అబద్ధము కాదా? 2. మనము ఒక మతముకు చెందినవారుగా ఉన్నప్పుడు అది మాది కాదని చెప్పడం అబద్ధము కాదా? అబద్ధీకులు నిజ దేవుని మోక్షరాజ్యమునకు వారసులు కారని, నిత్యత్వములో ప్రవేశము వీరికి అసలే లేదని లేఖనాలలో మీరు చదవలేదా? చదివి కూడా సత్యమును కాదనడం ఎంతవరకు న్యాయము? కాబట్టి ఇప్పుడు మనము మతస్తులము కాదని నిరూపించుకోవడం ఎంతైనా అవసరం. మార్గమైన సత్యమును చాటడానికి, సత్యమును అనేకులచే ఒప్పించడానికి ఒక ఆధ్యాత్మికమైన పోరాట పటిమ ప్రస్తుత కాలమందు ఎంతో అవసరమై యున్నది. గతకాలములో రేడియో వాయు తరంగాల వలన, ప్రస్తుత మందు జరుగుతున్న టి.వి. టెలివిజన్ల ద్వారా కొందరు మహాభక్తులు. ఆ సత్యమును దూర యంత్ర శ్రావణముల ద్వారా ప్రవటించుటకు ఎంతో ప్రయాసపడిరి. వారికి మనమెంతో ఋణపడి యున్నాము. విశ్వవాణి రేడియో, ప్రేమవాణి రేడియో, అలాగే శుభవార్త టెలివిజన్ ద్వారా, రక్షణ టి.వి. ద్వారా ఇలాగ అంతర్జాతీయ చానల్ల ద్వారా ప్రపంచానికే కాకుండా మనదేశానికి కూడా ఇట్టి సేవలు అందించిన ఈ ప్రార్థనా యోధుల వలన సత్యము ఇంతవరకు మన అందరికీ లభిస్తే దానిని సద్వినియోగము చేసుకొనుటకు చేతకాక అనేక అనర్థాలకు గురియై మతమనే ముసుగులో మగ్గుతున్న పరిశుద్ధులారా ఈ మంచి ప్రయత్నానికి ఏకీభవించండి. ముసుగు నుండి బయటకు రండి. మహిమ కార్యములను చాటండి. మనం సత్యమునకే సాక్ష్యులము కాని, మతమనే మస్తు మనకుండకూడదు. కులమనే కుష్టు కూడా ఆధ్యాత్మికంగా మనకు ఉండకూడదు. లోకరీత్యా సత్యమునకు వేరుగా కాకుండా సత్యమునకు అనుగుణంగా అన్ని కార్యములను చేయుటకు ఆల్ క్రిస్టియన్ రైట్సుతో ఏకీభవించండి. మన హక్కులు, రాయితీలు పొందండి. వివక్షతను, పక్షపాత వైఖరీలతో, స్వేచ్ఛను హరించే శక్తులతో శాంతియుతంగా పోరాడండి. ఏకమనస్సుతో, అంతర్గత వర్గబేధాలు లేకుండా క్రీస్తు బిడ్డలుగా ఐక్యతతో ముందుకు నడవాలని అభిలషిస్తున్నాను.

**నమ్మాలి మీరు..!** అంతాభ్రమ

విశ్వాసుల్లారా!.. మీరు మూఢభక్తి, అమాయకత్వాన్ని వీడండి.

ఎన్నాళ్లు అమాయకంగా మోసగించబడతారు! విశ్వాసులుగా ఇంకెన్నాళ్లు మిగిలిపోతారు.. క్రీస్తుకు శిష్యులుగా మీరు మారేదెప్పుడు? మీ పిల్లల చదువులకై మంచి స్కూళ్లను వెదకుతున్నారు.. చదివిస్తున్నారు. మీ చేతుల్లోనున్న బైబిలు మీరెప్పుడు చదివి గ్రహిస్తారు. మరింకెప్పుడు మీ పిల్లలకు అవి నేర్పుతారు. మీరట్టి వారుగా లేకుంటే దౌర్భాగ్యులైన బోధకులెందరో మిమ్మల్ని మోసగిస్తారు. జాగ్రత్త సుమా! అందుకో ఉదాహరణ చెప్తా చదవండి.. సభల్లో "ఇదిగో పరిశుద్ధాత్ముడు మన మధ్య సంచరిస్తున్నాడు. ఆయన గాయపడిన హస్తం మీమీదుంది.. దిగుతుంది.. నేను చూస్తున్నాను అంటూ భ్రమపరుస్తూంటారు.'' మీరు వినే ఉంటారు. మిమ్మల్ని మభ్యపరచి దోచుకునేందుకు దుర్బోధకుల పన్నాగాలే అవి. వారందరూ భ్రమపరచు ఆత్మ గలవారని గుర్తించండి. వారి మాయలో మీరు పడకండి. బైబిలు కంటే మిమ్మల్ని, మీ కుటుంబాల్ని బాగుచేసే గొప్ప పుస్తకం ఈ లోకంలో వేరేదీలేదన్నది ఎరగండి.

**ఆచరించాలి మరి..!**




# విదేశాలు వెళ్లేది అడుక్కోడానికా? వేసవి విడిదికా? దేవుని సేవ జరిగించుటకా?

ప్రభువునందు ప్రియులకు!

మనలో అనేకులు సేవంటూ బయల్దేరుతున్నారు. వీరు చేసేది సేవా? అంటే కాదనే చెప్పగలం. తన కుమారుడైన యేసుక్రీస్తు లోకం కోసం చేసిన కార్యాలను తండ్రియైన దేవుడు ప్రకటించమన్నారు. ఆ ప్రకటనను నమ్మినవారే గాక పరీక్షించి నమ్మినవారు కూడా ఆయనయందు విశ్వాస ముంచుతారు. ఆ విశ్వాసమే వారికి రక్షణ ఇస్తుందన్నది బైబిలు ద్వారా లోకానికి దేవుడిస్తున్న భరోసా. అది నమ్ముట, నమ్మకపోవుటన్నది వారి వారి ఇష్టాఇష్టాలపై ఆధారపడి ఉంటుంది. అందు బలవంతమేమి లేదు. దాన్ని నమ్మి క్రైస్తవులమైన మనలో అనేకులు విదేశీయులపై ఆధారపడి వారిచ్చే డబ్బులతో ఇక్కడ సేవలంటూ అనేక విధాలుగా ప్రవర్తిస్తున్నారు. వారిచ్చే డబ్బులతో అనాథలను, విధవరాండ్రను, వృద్ధులను, రోగులను, విద్యార్థులను ఆదుకొంటామంటుంటారు. అందుకు అవసరమయ్యే ప్రభుత్వ అనుమతులు పొందుతారు. అయితే ఇక్కడే ఓ తిరకాసుంది! అదేదనగా విదేశీయులను అడుక్కొని ఇక్కడ సేవ చేయాలని దేవుడు ఎక్కడా చెప్పలేదు. అసలు సేవచేయాలన్నవారు ఇతరుల సొమ్ముతో సేవ చేయుట ఎంత వరకు సమంజసం? ఆలోచించాలి. అనేకరకాల హోమ్‌ల పేరట అట్టివారు అడుక్కొంటున్నది వారి విలాసాల కొరకేనన్నది సుస్పష్టం. అది వారి జీవితాలు, వాటి యందు అగుపర్చే దర్పాలు చూస్తే ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది. వారు అనుభవిస్తున్న ఇప్పటి విలాసవంత జీవితం వారి పాతబ్రతుకులో చేసిన వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల వల్ల అసాధ్యం. ఈ విషయాన్ని విదేశాల్లో అడుక్కొనే వారి జీవితాలు లోకానికి చెప్పకనే చెబుతాయి. విదేశీయులు క్రీస్తు పరిచర్యచేస్తారన్న నమ్మకంతో వారి కష్టార్జితాన్ని ఎంతో ఇష్టంగా వీరికి ఇస్తారు. వీరు దాన్ని దోచేస్తూ ఇదివరకెప్పుడు తమ బ్రతుకుల్లో లేని, చూడని విలాసవంత వస్తువాహనాదులు, ఎకరాలకు ఎకరాలు భూములు కొంటూ 'తమకిష్టమైనపేర్లు' వాటికి పెట్టుట దేవుని మోసగించుట కాదా? దేవుని ఎవరూ మోసగించలేరన్నది వీరు ఎరిగినా పెడచెవిన పెడుతూ శాపగ్రస్తులవుతున్నారు. ఆ శాపమే వారిలోను, వారి కుటుంబస్థుల్లోను స్పష్టంగా కనబడుతుంటుంది. తద్వారా వారు తమ కుటుంబసాక్ష్యలు పోగొట్టుకుంటున్నారు. బ్రతుకులను చిధ్రం చేసుకుంటున్నారు. **'కోటీశ్వరులు' అనిపించు కోగలుగుతున్నారే గాని 'తోటి వారికి సహకారులు' అనిపించు కోలేకపోతున్నారు.** విదేశాలనుంచి సొమ్ములొస్తున్నా వీరు ఎవరికి సహకరించరు బ్రదర్ అంటున్న అనేకమంది కాపర్లు, విశ్వాసులు తెలుసుకోవాల్సింది ఒకటుంది. అదేదనగా **'ఇతరులను అడుకున్నవాడు మరొకరికి సహకరించలేడు'**. ఎందుకంటే వాటిని మరలా పొందాలంటే అడుక్కోవాలికదా! అందువల్లే ఏ అడుకున్నవాడూ ఇతరులకు సహాయం చేయడు. అదే కష్టించి సంపాదించినవారు అనూహ్యంగా ఇతరులకు సహాయసహకారాలందిస్తారు. ఎందుకంటే వారు సహకరించి ఇచ్చింది మరలా కష్టించి సంపాదించుకోగలరు కాబట్టి. సేవంటూ విదేశీయుల్ని, స్వదేశీయుల్ని అడుక్కొనే వారిని నమ్మకండి... మీ దరి జేరనీయకండి, వారు మిమ్మల్ని చూపి, ఇంతమంది మా వెనుకున్నారని చెబుతూ విదేశీ స్వదేశీయుల దగ్గర దండుకొంటారు. అందుకోసం వీరు ఎండాకాలంలో మాత్రమే విదేశాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఇక్కడ ఎండలెక్కువ గదా! విదేశీసొమ్ములు బీదలకు సహకరించేందుకు, తద్వారా క్రీస్తుప్రేమను లోకానికి కన్పరచేందుకు వినియోగించాలనే వారు ఇస్తారు. అది మరచి విలాసాలకు, హోదాలను వెలగబెట్టేందుకు వాడేవారిని ఏమనాలో మీరే చెప్పండి అని నేనంటే, కొందరు సహోదరులు వారిని క్రీస్తు ద్రోహులు అంటున్నారు. అందువల్లే ముష్టితో సంపాదించిన డబ్బువారికెంతున్నా వారున్న ప్రాంతంలో వారికి విలువే ఉండదు. "విలువే లేని వాడు సిలువ వేయబడిన యేసుని" ఏం ప్రకటించగలడు? ఒకవేళ ప్రకటించినా నమ్మేదెవరు? అంటున్నారు. ఇది అందరూ ఆలోచించాల్సిందే.

# భూమి యెహోవాది. అక్రమంగా అమ్మిన వారు శాపగ్రస్తులు

## దేవుని సేవకు ఇవ్వబడిన భూములను ఆక్రమించి అమ్ముకున్నవారు ఎవరైనా బాగున్నారా? కుటుంబసాక్ష్యాలైనా మంచిగున్నాయా?

ఎట్టి పరిస్థితుల్లోను బాగుండవని బైబిల్లో లేఖనాలను గ్రహించి, బోధిస్తున్న అనేక బోధకులంటున్నారు. రాష్ట్రంలో అలాంటివారు ఇప్పటికే ఎందరో శ్రమలపాలైయ్యారు. మరెందరో రోగాలపాలయ్యారు. ఇంకొందరు కుటుంబీకులను, కుటుంబ సాక్ష్యాలను పోగొట్టుకున్నారు. వీటిని బట్టి ఆలోచిస్తే బోధకులు చెప్తున్నది నిజమని నమ్మక తప్పట్లేదు. స్థల వివాదాల్లో కూరుకున్న వారు ఇప్పటినుంచైనా మారాలి. దేవుని సేవకు మునుపటి రోజుల్లో మిషనరీలు ఇచ్చిన భూముల్ని అముకమకోకండి. నాశనపాత్రులు కాకండి. దైవోగ్రత మరింతగా మీపై కుమ్మరింపబడక మునుపే మారుమనస్సు పొందండి. మిమ్మల్ని, మీ కుటుంబీకులను ఆ ఉగ్రతనుంచి కాపాడుకోండి. ఇది అనేకమంది క్రైస్తవ భక్తుల మనోవేదన. కోరిక కూడా!

అందరూ అంతటా సంతోషానందాలతో జీవిస్తూ దేవుని పరిచర్య జరిగించాలన్నది 'క్రైస్తవనాడు' కోరిక. అందరూ అలావుంటేనే కదా దేవునికి మహిమ! మిమ్మల్ని బట్టి లోకస్థులచే దేవుని నామం దూషింపబడరాదన్న యేసు మాటలే ఈ శీర్షికని గ్రహించాలని కోరుతూ...

*- క్రీస్తునందు మీ సహోదరుడు వైకెయార్.*

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ మనం నోటితో గాలి పీల్చుకోగలం. కాని గుర్రాలు అలా పీల్చుకోలేవు.

❖ పశ్చిమ ఆఫ్రికా ప్రాంతంలోని యోరుబా తెగలో ప్రపంచంలోనే అత్యధికంగా సగటున వెయ్యిమందిలో 45 మంది కవలలు పుడతారట.

❖ రోమన్లు 'నీరు, సముద్ర దేవత'గా పూజించే నెప్ట్యూన్ చేతిలో త్రిశూలం ఉంటుంది.



దోసకాయలో 90 శాతంపైగా నీరే.

❖ ప్రపంచవ్యాప్తంగా సుమారు 100 కోట్లపైనే కంప్యూటర్లు ఉన్నాయని అంచనా.


❖ మనదేశంలో రోజూ సువారు కోటిన్నరమంది సినిమా టిక్కెట్లకోసం క్యూలలో నిలబడతారని అంచనా.

❖ రోజు తాగిస్తే పందులు కూడా మద్యానికి బానిసలవుతాయి.

❖ స్టాచ్యూ ఆఫ్ లిబర్టీకి పాదరక్షలు తొడగాలన్న ఆలోచనేమైనా మీకొస్తే 879 నెంబరు సైజు చెప్పులు కొనాల్సి ఉంటుంది.



❖ దోమలు గంటకు 1-1.5 మైళ్ల వేగంతో ఎగురుతాయి.




❖ జార్ఖండ్ అంటే 'అడవుల భూమి' అని అర్థం. అందుకే దాన్ని వనాంచల్ అని కూడా పిలుస్తారు.

❖ సాధారణ మానవుడి శరీరం 45 డెల్ (నొప్పికి ప్రమాణం)ల నొప్పిని మాత్రమే భరించగలదు. బిడ్డకు జన్మనిచ్చేటపుడు స్త్రీలు భరించే నొప్పి సుమారు 57 డెల్.

❖ వేలిముద్రల్లానే ఏ ఇద్దరి వ్యక్తుల పెదాల ముద్రలూ ఒకేలా ఉండవు.

❖ మొత్తం భూభాగంలో దక్షిణ అమెరికా ఖండం వాటా 3.5 శాతం.

సుప్రసిద్ధ బాలీవుడ్ చిత్రం 'మొఘల్ ఎ ఆజం' చిత్రీకరణకు సుమారు తొమ్మిదేళ్లు పట్టిందట.



# దేవుని ప్రేమ మనలో...?!



**రెండవది, నీవు నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెననునదియే.**

పై వాక్యము దేవుని ఆజ్ఞల్లో రెండోది. అది మన 'లో' ఉండాలి.. నిండాలి. మొదటిది దేవుని ప్రేమించాలి. యేసుక్రీస్తు మానవాళికి తెలిపిన గొప్ప ఆజ్ఞల్లో రెండోదే మనల్ని మనం ఎంతగా ప్రేమించుకుంటామో అంతగా పొరుగువానిని ప్రేమించాలన్నది. ఇది కేవలం బైబిలు చదివిన వారికి మాత్రమే గోచరమౌతుంది. అంటే క్రైస్తవులమైన మనకు మాత్రమే చెందుతుందన్నది గమనించాలి. మనం ఆ వాక్యాన్ని మన బ్రతుకులో చూపగలిగితే చాలు. ప్రపంచం మనలో క్రీస్తుని చూస్తుంది. ఈ ఆజ్ఞ చూడ్డానికి ఎంతో సులువుగానే ఉన్నట్లు కన్పడుతుంది. కాని ఆచరించుటకు ప్రయత్నించినప్పటి నుంచే అదెంత కష్టమైనదో అవగాహనలోకొస్తుంది.

ప్రపంచం యావత్తూ యాంత్రిక జీవనంలో కొట్టుమిట్టాడుతోంది. ప్రతివారి జీవితం బిజీ బిజీ. ఏ నిమిషం కూడా వృధాకాకూడదన్నట్లు ప్రతి వారూ ఉరుకులు పరుగులతో జీవితం గడుపుటకే ఇష్టపడుతున్నట్లు నేటి సమాజాన్ని చూస్తే తెలుస్తుంది. దేవుని ఎరిగిన క్రైస్తవ కుటుంబాల్లో అనేకం అందుకు భిన్నంగా లేవు. ఇది శోచనీయం. ప్రొద్దున్న ఓ ప్రార్ధన, బైబిలు పఠనం. వీలుంటే మధ్యాహ్నం మరో ప్రార్ధన. రాత్రి అవసరమనిపిస్తే బైబిలు పఠనం, ప్రార్ధన తప్పని సరి. ఎందుకంటే మరి ప్రొద్దున్న లోకాన్ని చూడాలిగా. ఇలా ఎవరో ఏదో చెప్పి బలవంతంగా నడిపినట్లు అనేక క్రైస్తవ కుటుంబాలుంటున్నాయి.

తమను గూర్చి తాము ఆలోచిస్తూ, నిరంతరాయంగా 'లోకంలో' శ్రమిస్తూ, కష్టాలొస్తే ప్రభువుని గుర్తుంచుకొనే కుటుంబాలే ఎక్కువని వింటున్నాం. కష్టాలు రాకున్నా వ్యాపార ఉద్యోగాల్లో మేలు ఒనగూడితే ప్రభువుకో కొంత కేటాయించు వారూ లేకపోలేదు. ఇంతగా తమను తాము ప్రేమించుకుంటున్న వారు చెప్పగలరా.. తమ పొరుగువారిని తమలాగే ప్రేమిస్తున్నామని. యేసు చెప్పిన మాట క్రైస్తవులే ఖాతరు చెయ్యకపోతే ఇతరులు మనమాటలెందుకు వినాలి? మనం ప్రకటించు యేసుని ఎందుకు నమ్మాలి? దేవుని ప్రేమించుట అంటే ఆయన ఆజ్ఞలను గైకొనుటన్నది బైబిలు ఘంటాపథంగా చెబుతుంది. ముఖ్యమైన రెండో ఆజ్ఞే పాటించని వారు క్రైస్తవులెట్లవగలరు? ఆలోచించాలి.

దేవుని అనగా వాక్యాన్ని ప్రేమించి ఆచరణలో చూపగలిగిన ప్రతి కుటుంబమూ దైవాశీర్వాదాలకు పాత్రమౌతుంది. అట్టి వారు యేసుని గూర్చి సువార్త ప్రకటించినా ఇతరులూ వింటారు. అందుక్కారణం వారి కుటుంబస్థుల జీవనమే. అట్టి కుటుంబాలే దేవుని కుటుంబాలు. దేవుని పేరట డబ్బులు దండుకొంటూ, విలాసాలు వెలగబెడుతూ, కుటుంబసాక్ష్యం లేకుండా జీవిస్తూ యేసుని గూర్చి చెబితే ఎవరు వింటారు. మరింకెవరు నమ్ముతారు? క్రైస్తవ కుటుంబమనిపించుకొంటూ మంచి సాక్ష్యం లేని వారున్న ప్రాంతంలో యేసుని ఎవరూ అంగీకరించరు. అందుక్కారణం ఆ కుటుంబమే. దేవుని ఇతరులు అంగీకరించుటకు ఆటంకంగా కన్పించే ప్రతి కుటుంబము క్రైస్తవ కుటుంబమవదు. అట్టి కుటుంబాలు లోకాన్ని, దాని ఆశలను ప్రేమించి, లోకాధిక్యతలకై ప్రాకులాడే కుటుంబంగా పేరెన్నికగంటుంది. తద్వారా ఆ కుటుంబం సాతాను కుటుంబంగా మారుతుంది. సాతాను అప్పటికి 'ఓహో' అన్పించేట్లు అట్టి కుటుంబాలను లోకానికి చూపుతాడు. తుదకు మరణానికి అప్పగించి నాశనం చేస్తాడు. ఇలా నాశనమైన ఎన్నో క్రైస్తవ కుటుంబాలను ఇప్పటికే చూచాము. చాలామంది క్రైస్తవులు మొదట దేవుని వలన జీవిస్తారు. రానురాను సాతాను వలలో పడి'పోతారు'. నాశనమై'పోతారు'.

లోకాశలలో పడిన వారిలో ప్రేమన్నది అంతకంతకు తగ్గిపోతుంది. దైవాసక్తి గలవారిలో ప్రేమన్నది దినదినం ప్రవర్ధమానమౌతుంది. క్రమక్రమంగా లోకంలో వర్ధిల్లజేస్తుంది. పరలోకానికి పాత్రులను చేస్తుంది. ప్రేమ మనలో నిండుతున్నకొలదీ పొరుగువారిని ప్రేమించేట్లు చేస్తుంది. పొరుగువారిని ప్రేమించు ప్రతి వారూ రోజులు గడుస్తున్న కొలదీ సమాజంలో మంచి వారుగా గుర్తించబడతారు,ఘనపరచబడతారు,వేనోళ్ల కొనియాడబడతారు. అందెట్టి సందేహము వలదు. అందుకు నిదర్శనంగా ఉన్న యేసుక్రీస్తు జీవన విధానమే మనకు మాదిరి. ఆయన చూపిన మాదిరిని ఆయన శిష్యులు అనుసరించారు. వారందరూ దేవుని దయ మనుష్యుల దయ పొందారు. బైబిలు ద్వారా నిరంతరం వారిపేర్లు ప్రకటించబడుతూనే ఉన్నాయి.

యేసు ప్రేమను ఏమని వర్ణింపగలం? అందరి కోసం ప్రాణం పెట్టిన ప్రేమ. దేవుని ఔన్నత్యాన్ని లోకానికి తెలుపుటలో అలుపెరుగని ప్రేమ. దేవునికి ఆలయంగా తన శరీరాన్నే నిలుపుకున్న ప్రేమ. ప్రతిచోటా, ప్రతి విషయంలోనూ యేసుక్రీస్తు తనతండ్రి, మనతండ్రియైన దేవుని మహిమ పరుస్తూనే సాగినట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది. యేసుక్రీస్తు లోకాన్ని ప్రేమించి, తన ప్రాణం పణంగా పెట్టి మనందరికి రక్షణ కల్గించారు. లోకస్థులచే 'శకపురుషునిగా' గుర్తించబడి గౌరవించబడుతున్నారు. అద్వితీయ గౌరవమే 'శకపురుషుడు'. ఇంకొకరికి ఇచ్చేందుకు అవకాశమే లేని ఒకే ఒక గొప్ప గుర్తింపు 'శకపురుషుడు'. అది తన వలే పొరుగువారిని ప్రేమించిన యేసుకే దక్కింది. ఇప్పుడాలోచించండి, క్రైస్తవ కుటుంబంగానే గుర్తించబడాలనుకుంటున్నారా? అయితే మిమ్మల్ని మీరెంతగా ప్రేమించుకుంటున్నారో మీ పొరుగు వారిని అంతగా ప్రేమించండి. కొందరైతే తమ ఇంట్లో, ఆఫీసుల్లో పని చేస్తున్న వారినే సరిగ్గా ప్రేమించరు. వారు సెలవు పెడితే జీతం తగ్గించేస్తారు. ఇది భాదాకరం. కనీసం పని చేయుటకు వస్తున్న వారినైనా ప్రేమించుట అలవాటు చేసుకొంటే చాలు. ఆ ప్రేమ విస్తరిస్తూ అనేకులకు సహకరిస్తూ ఆదరణకరంగా ఉండేందుకు పురిగొల్పుతుంది. తద్వారా ఆ కుటుంబం ఓ గొప్ప క్రైస్తవ కుటుంబంగా లోకస్థులచే గుర్తించబడుతుంది.. గౌరవించబడుతుంది. దేవుడు మన నుంచి కోరేదదే. అప్పుడే మన ద్వారా దేవునికి మహిమ. క్రైస్తవ కుటుంబాలన్నీ ఇతరులు దేవుని నమ్మేందుకు ఆటంకంగా ఉండరాదని ఆశిస్తూ.. బ్రదర్.వై.ధనరాజు

నా చిన్న కుమారుడు ధనరాజు వ్రాసిన, తెలిపిన దేవుని వాక్యభావ మర్మం ఈ విధంగా వ్రాసే అవకాశం దేవుడు నాకిచ్చినందున దేవునికి స్తోత్రం చెల్లిస్తున్నా. రాబోవు రోజుల్లో నా చిన్న కుమారుడూ తానే స్వయంగా దేవుని కొరకు మరింత వ్రాస్తూ, బోధిస్తూ సేవలో ఎదగాలని యేసుక్రీస్తు పేరట దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ వేడుతున్నా. పాఠకులైన మీరు కూడా మా కోసం ప్రార్థించాలని కోరుతున్నా... బ్రదర్.వై.కనకరాజు.

**దేవుని గూర్చి బైబిలు ద్వారా కొత్త కొత్త విషయాలు మీకు తెలుస్తున్నాయా? మీకు వ్రాయాలనుందా? వ్రాయలేకపోతున్నారా? అయితే ఆ తలంపులను, సంగతులను మాకు క్లుప్తంగా వ్రాయండి. దాన్ని మేము విస్తరించి ఓ శీర్షికగా మీ పేరు, ఫోటోతోనే ఉచితంగా ప్రచురిస్తాం. 'క్రైస్తవనాడు' పాఠకులైన మీ కోసం ఇస్తున్న సదవకాశమిది. రండి! మీరూ రచయితలై దేవుని మరింతగా మహిమపర్చండి. పై శీర్షిక అలానే వ్రాయబడింది.**




క్రైస్తవులకు ఇదో వింత! ఈ **666** నెంబరును గూర్చి ఎవడి బుర్రలోకొచ్చింది వాడు చెబుతూనే ఉంటాడు. విదేశీ పిచ్చోళ్లైతే ఇక్కడున్న అనేకులకు వెర్రెక్కించే విధంగా తమ వెబ్‌సైట్లలో **666** గురించి ఇష్టానుసార వివరణలిస్తున్నారు. వాటిని చూచి ఇక్కడున్న అనేకులు వాటిని కాపీ కొడుతూ తామేదో పెద్ద జ్ఞానులమైనట్లు ఫోజులు కొడ్తున్నారు.

అసలింతకూ అది జ్ఞానమా? అన్న ఆలోచన ఎందరు చేస్తున్నారు? అట్టి ఆలోచనే వీరు చేయగలిగితే లేఖనాల్లో దేవుడు తన్ను గూర్చి బయల్పరచిన దైవజ్ఞానం వీరికెప్పుడో అర్థమవుతూనే ఉండేది. తద్వారా మంచి సేవకులుగా బహునోళ్ల ప్రసంశించబడేవారు. లోకంలో ఎవడో ఎక్కడో ఏదో చెప్పినా, రాసినా అది వీరికి గొప్పగా అన్పిస్తుంది. తామో జ్ఞానులమన్నట్లు వీరు అవే విషయాలు చేప్పేస్తుంటారు. ఎవరేం చెప్పినా విని, అవి బైబిల్లోగల లేఖనాలకు అనుకూలమా? లేక వ్యతిరేకమా? అని పరిశోధించమన్న దేవున్నే ప్రక్కన పెట్టేస్తారు అట్టి దౌర్భాగ్యులు. లేఖనాలతో సరిపోల్చుతూ, సరిచూచుకోవాలంటే వీరికి కొంతైనా దైవజ్ఞానం ఉండాలిగా? ఎప్పుడైనా అందుకోసం ప్రయత్నించాలిగా? అవేవీ వీరి జీవితాల్లో మచ్చుకైనా కానరావు. దైవజ్ఞానం వీరికక్కరలేదు. ధనసంపాదనా జ్ఞానం మాత్రమే వీరిక్కావాలి. అందుకోసమై ఎంత సమయమైనా వెచ్చిస్తారు. ఎంత దూరమైనా వెళ్తారీ దౌర్భాగ్యులు. అదే దేవుని జ్ఞానం నేర్పే వారున్నారు వెళ్దాం రండి అనండి చాలు. వీరు మాయమవడం ఖాయం. మరెప్పుడూ మీ గుమ్మం తొక్కరు. అట్టి వారికి కావల్సిందల్లా ఎవడో ఏదో చెబితే 'వీరికినచ్చితే' నమ్మేయడమే. అది దేవునికి నచ్చిందా లేదాయన్నది వీరి కనవసరం. అందుకే రాష్ట్రవ్యాప్తంగా సేవకులు, విశ్వాసుల్లోను కూడా వయస్సు మీదపడినా ఏ పనీపాటూలేక, కనీస గుర్తింపులేక, చెప్పుకోడానికో అడ్రసులేకుండా నిర్వీర్యంగా తమ బ్రతుకులను వెళ్లదీస్తున్న వారెందరో కన్పడతారు. ఇది కడుశోచనీయం. క్రీస్తులేని వారు దౌర్భాగ్యులెలా అవుతారోనన్నదానికి వీరే ఉదాహరణ. వీరెంత సేపూ పనికి మాలిన వాటికోసం అనగా **666, 7** సంఖ్య సంపూర్ణం, **40** రోజుల ఉపవాసం, **3** వారాల కూడిక, **7** వారాల గృహకూటమి లేక ప్రార్థన అంటూ నెంబర్ల ప్రాముఖ్యతను విశ్వాసులకు అంటగడుతుంటారు. ఇవన్నీ భ్రష్టత్వానికి చిహ్నాలు. మీ ఇంట్లో దేవుడు ఓ కార్యం చేసేందుకు నీవు **3** వారాల సమయం దేవునికిస్తావా? ఎంత ధైర్యం నీకు? అని విశ్వాసులను ప్రశ్నించాల్సింది పోయి... వారిచే అవి అభ్యాసం చేయించుట శాపగ్రస్తులు చేసేపని.

ప్రియులారా! దేవుడు మనింట్లో ఓ కార్యం చేయుటకు **3,4,7** లేక **40** రోజులు అవసరమా? అన్ని రోజులు సమయం ఇస్తే గాని దేవుడు చేయలేరా? ఆలోచించాలి. మనయెడల దేవుడు కార్యాలు చేయని క్షణమేదో చెప్పగలరా? ప్రతిక్షణం ఆయనకు ఇష్టుల యెడల తన కార్యాలు మన కోసం చేస్తూ మహిమ పొందుతున్న దేవుడాయన. అందుకు 'దేవునికి స్తోత్రము'. మరిన్ని కార్యాలు చేయుటకు తగు జ్ఞానం, శక్తిని అడగాలి. "దేవుని కార్యాలు మీరు చేయండి.. అప్పుడు మీ యెడల తన కార్యాలను మీరు అడుగక మునుపే ఆయన చేస్తారు." ఇది క్రైస్తవనాడు తొలినాళ్ల నుంచి చెబుతున్నదే.. ఆచరిస్తున్నదే.

మన శక్తికి మించిన దేవుని కార్యాలు చేయుటయందు ఆసక్తి ఉంటే ప్రార్థనలో దేవునికి తెలియజేస్తూండాలి. వాటిని మనకున్న శక్తి సామార్ధ్యాలతోనే మొదలు పెట్టాలి. వాటిని ముందుకు తీసుకెళ్తూ అందుకు అవసరమయ్యే ప్రతిదాన్ని సమకూర్చి మనకు ఘనతను కలుగజేస్తారు. మన వెలుగు ప్రకాశిస్తుంది. తద్వారా ఆయన మహిమ పొందుతారు. అట్టి దేవున్నే మనం కలిగున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'. పనికిమాలిన అంకెల లెక్కలు మానండి. ప్రతి మేలుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట నేర్చుకోండి. దేవుని కార్యాలయందు 'ఆసక్తి' కలిగుండండి.

**మీ సరిహద్దులు విశాలపరచబడుటవల్ల దేవుడు మహిమ పొందుతాడు. అలాగే మన జీవితాల్లో కూడా దేవునికి విశాలత ఉంటే మనల్ని లోకంలో విశాలపరుస్తాడు. అందుకు ప్రార్థన అత్యవసరం. దేవునితో సహవాసం లేకుండా దేవుడు ఎవర్నీ విశాలపర్చలేడు.**

***-బ్రదర్ కె. రత్నకుమార్, గుంటూర్***

# పరిచర్య, పబ్లిసిటి రెండూ ఒక్కటేనా?!

పరిచర్యకు, పబ్లిసిటీకి ఉన్న బేధమేంటో మనలో చాలామందికి తెలియట్లేదు. కొందరికి తెల్సినా, డబ్బుఖర్చు చేసే మనస్సు లేక పరిచర్యకు పబ్లిసిటీ అన్న ముసుగువేస్తున్నారు. మీరు చేస్తున్న దేవుని పరిచర్య ప్రకటింపబడకపోతే దేవుడు మీకు తగిన గుర్తింపు ఇవ్వరు. మనలో అనేకమంది అనేక రకాలుగా డబ్బు సంపాదిస్తూ 'కోటీశ్వరులు'గా చలామణీ అవుతున్నారు. కాని అందుకు తగ్గ మహిమ ఈ లోకంలో వారికి లేదనుట నిర్వివాదం. మన ద్వారా దేవుడు చేయిస్తున్న సేవ ప్రకటింపబడకపోతే మన తర్వాత మన కుటుంబీకులు సేవను ఎలా చేస్తారు. మనం చేసే దేవునిసేవ అనేకులను పురిగొల్పాలి. మాదిరికరంగా ఉండాలి. లేకుంటే క్రైస్తవులని మీరని పించుకుంటున్నా మీరు క్రైస్తవులే కారన్నది బైబిలు పండితుల మాట. యేసు చేసిన కార్యాలను బట్టి తండ్రియైన దేవుడే నాడు అందరిలో ఆయన్ను మహిమ పరచారన్నది మరువకండి. కాట్టి ఇకపైనైనా మీ దగ్గరున్న డబ్బుకు తగిన గుర్తింపు ఈ లోకంలో ఉందో లేదో మీకై మీరే పరీక్షించుకోండి. మీ డబ్బు మీయొద్దే ఉంటుందేమోగాని రానున్న దినాల్లో మీరుండరన్నది గుర్తించండి. మనమున్నా లేకున్నా మన ద్వారా జరిగే దేవుని సేవ అనేకుల్ని పురిగొల్పాలి. ఎందరికో మాదిరి కావాలి. అందుకు 'ధనాన్ని' సద్వినియోగం చేయాలి. అపోస్తలులు అదే చేశారు. అందుకే వారు ఎప్పటికీ అందరిచే కొనియాడబడతారు. ధనాన్ని ప్రేమించక దేవున్నే వారు ప్రేమించారు. 'తమకొచ్చిన ధనాన్ని అందరికీ వారివారి అక్కరచొప్పున పంచేసత్తా వారికుందని నిరూపించారు'. తద్వారా ధనం దేవునికోసమేనన్నది వారు చేతల్లో చూపారు. కాబట్టి మిమ్మల్ని ఆలోచించమంటున్నా! మీ చదువులకు, మీ దగ్గరున్న ధనానికి తగిన విలువ మీకుందా? లేదంటే అందుక్కారణం వాటిని మీకిచ్చిన దేవుని కోసం వాటిని ఉపయోగించకపోవుటయేనన్నది నిర్వివాదం. ఉపయోగిస్తేనే సరిపోదు. ఆ సేవ ప్రకటించబడాలి.. అనేకులకు మాదిరి కావాలి.

మా సేవ రహస్యం మండీ! దేవునికి తెలిస్తేచాలన్న కబుర్లు చెప్పకండి. దేవునికి తెలియకుండా మీరు 'ఏ గ్రహంలో' సేవ చేయగలరు?! దేవునికి తెలిస్తే చాలన్నవారు డబ్బుని ప్రేమించి, ఖర్చు చేయుటకు మనసొప్పని వారేనన్నది వారి మాటలు, ప్రవర్తనల బట్టియే తేటతెల్లమౌతుంది. మరికొందరు సేవకు సహకరిస్తారు.దాన్ని ఇతరులకు తెలియజేయ వద్దంటారు. రహస్యంగా ఉండాలనుకుంటారు. ఇది చాలా తప్పు. సేవన్నది బహిరంగం. సేవకు సహకరించుటా బహిరంగమే.'రహస్యంగా ఇచ్చేది ధర్మం'. బహిరంగంగా ఇచ్చేది కానుక. ఈ అవగాహన లేనివారే తాము దేవుని కోసం చేసింది రహస్యంగా ఉంచాలనుకుంటారు. దేవునికి ధర్మం చేసేటంతటి గొప్పవారు ఈ లోకంలో ఎవరైనా ఉంటారా? ఉండరు! తాము దేవుని కోసం చేసిన దాన్ని రహస్యంగా ఉంచమని కోరేవారు దేవునికే ధర్మం చేసే వారిగా వాక్యం వారిని పరిగణిస్తుంది. కాబట్టి అట్టివారు జాగ్రత్త పడాలి. తాము చేసిన దాన్ని సాధ్యమైనంతలో అనేకులకు తెలపాలి. అది దేవునికి ఇష్టమైనదని ఎరగాలి. అనేకులకు తెలియచెప్పుట పరిచర్యలో ఓ భాగం! ఇకపై చేద్దామనుకుంటున్నది, అప్పటికే చేసిందాన్ని పదేపదే చెప్పుట/ ప్రచురించుట పబ్లిసిటీ.

# మీటింగుల్లో సినిమా కల్చర్!

ఈ మధ్య కొందరు బోధకులు ఫక్తు సినిమా ఫార్ములాను అనుసరిస్తున్నారు. మీరూ చూసుండొచ్చు. మీటింగు అయిన వెంటనే ఒకడు మైకు పట్టుకొని కొందర్ని అడుగుతుంటాడు. వారేమో అబ్బో.. ఆహా... ఓహో.. అంటూ తెగ చెబుతుంటారు. ఇదంతా కొత్త సినిమాలు రిలీజైన సినిమా థియేటర్ల దగ్గర జరిగేతంతు. ఆ విధంగా సినిమాపై ప్రేక్షకుల అభిప్రాయాన్ని అడుగుతుంటారు. ఆ టెక్నిక్ సినిమా ఎక్కువ రోజులు ఆడేందుకు ఉపకరిస్తుందన్నది ఆయా నిర్మాతల నమ్మకం. అలాంటి పబ్లిసిటీ పిచ్చి టివి బోధకుల మీటింగుల తర్వాత కనబడుట కడుశోచనీయం. ఈ జాఢ్యం అందరికీ అంటకుండా ఉండాలని విశ్వాసుల్లో అనేకులు ఎంతో బాధగా చెబుతున్నారు. బోధకులూ! ఈ విషయం కాస్త చెవినబెట్టి ఆచరణలో పెట్టండి. క్రైస్తవులు లోకాన్ని అనుసరించరాదు. క్రైస్తవులనే లోకం అనుసరించేట్లు ఉంటేనే దేవునికి మహిమ. అవునా? కాదా?

## ఫీల్డ్‌కౌన్సిల్ పున:ప్రారంభం



బొచ్చ మనోహర్‌కుమార్

**మే 26, అనకాపల్లి:** నాగులాపల్లి ప్రాంతంలోనున్న డేవిడ్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చినందు 'ది అనకాపల్లి బాప్టిస్ట్ ఫీల్డ్‌కౌన్సిల్' పున:ప్రారంభమైంది. విశాఖ కల్వరి చర్చి అధ్యక్షులు ఎం.నారాయణరావు అధ్యక్షత వహించారు. ఎం.జేసుదాసు (కాకినాడ), ఇమ్మానుయేలు (రామచంద్రాపురం), టి.ఐజక్ (క్విర్క్ మెమోరియల్ చర్చి, విశాఖ), సామ్యూల్ చిన్నయ్య (పిఠాపురం), రిటైర్డ్ హెచ్.ఎం.జాన్ (చోడవరం), అబ్రహాం (అనకాపల్లి), ఎం.విజయకుమార్ తదితర బాప్టిస్టు నాయకులు పాల్గొన్నారు. ఈ ఫీల్డ్‌కౌన్సిల్ గోదావరి ఫీల్డ్‌కౌన్సిల్‌కు ఎఫిలియేటెడ్‌గా ఉంటుందన్నారు. 'ది అనకాపల్లి బాప్టిస్ట్ ఫీల్డ్‌కౌన్సిల్' పున:ప్రారంభానికి స్థానిక సంఘ అడ్వైజర్ బొచ్చ మనోహర్‌కుమార్ చేసిన కృషిని బట్టి ఆయన్నే అధ్యక్షులుగా నియమించారు. ఆయనైతే సమర్థవంతంగా కౌన్సిల్‌ను ముందుకు తీసుకెళ్లగలరని అందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ నూతన కార్యవర్గం రెండేళ్లు కొనసాగుతుందన్నారు.

## విజయనగరం తాండ్రంగి గ్రామంలో సువార్త, సభ

ప్రసంగిస్తున్న పాస్టర్ జె. స్టీవెన్, అబ్రహామ్ తదితరులు



**విజయనగరం:** తాండ్రంగి గ్రామంలో స్థానిక కాపరి అబ్రహాము, సంఘస్థుల ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాల్లో సువార్త జరిగింది. రాత్రివేళ తాండ్రంగిలో సువార్త, సభ జరిగింది. అందుకు సహకారులుగా విశాఖలో ఆరిలోవ ప్రాంత పాస్టర్ జె.స్టీవెన్ బృందం ఉన్నారు. పాస్టర్ జె.స్టీవెన్ వాక్యమందించారు.పాస్టర్ జె.స్టీవెన్ జీసస్ గ్రేస్ చర్చి (ఆరిలోవ) వ్యవస్థాపకులు. 'క్రైస్తవనాడు' తొలినాళ్లలో ఆర్టికల్స్ వ్రాసేవారు. ఆయన అప్పటి 'క్రైస్తవనాడు' పాఠకులకు పరిచయస్తులే. ఈ సువార్త, సభ జరిగేందుకు ముఖ్యకారకులు బ్రదర్ ఎం.శామ్యూల్ రాజు దంపతులు మరియు ఆయన తల్లి రాజమ్మలు. బ్రదర్ ఎం.శామ్యూల్ రాజు ఆరిలోవలో కాఫీ హోటల్ నడుపుతూ సేవకు సహకారంగా ఉంటుంటారు. ఆయన సొంత ఊరు విజయనగరంలో గల తాండ్రంగి. అందువల్లే ఆయన సొంతూరు వారు రక్షణపొందాలన్న ఆకాంక్ష కలిగి సువార్త, సభను జరిపారు. పరిసర ప్రాంతాల్లో సువార్త ప్రకటిస్తూ కలియతిరిగారు. స్థానిక కాపరి, సంఘస్థులు మొత్తంగా కలిసి జరిగించారు. ఇది ఆహ్వానించదగినదన్న అభిప్రాయాలు సువార్త పట్ల ఆసక్తి గలవారి నోటంట వినవచ్చాయి. ఈ సువార్త, సభకు 'క్రైస్తవనాడు' ప్రతినిధిగా బ్రదర్ వి. అబ్రహాము హాజరయ్యారు.

బ్రదర్ సామ్యూల్ రాజు, ఆయన తల్లి రాజమ్మ



## క్రీస్తు సంఘాల ఆధ్వర్యంలో సువార్త సభలు




**మే 28 అనకాపల్లి:** స్థానిక క్రీస్తు సంఘ కాపరి బ్రదర్ ప్రకాశ్ ఆధ్వర్యంలో అనకాపల్లి రావుగోపాల్‌రావు కళ్యాణమండపంలో సువార్త సభలు జరిగాయి. ఈ సభల్లో ముఖ్య వక్తలుగా బిక్కవోలు క్రీస్తుసంఘ నాయకులు బ్రదర్ సామ్యూల్ రాజు తదితరులు విచ్చేసారు. క్రీస్తుసంఘాలు ఇంతకముందు సువార్త సభలు జరిపిన దాఖలాలు లేవు. ఇకపై సువార్తలు జరపాలన్న ఆకాంక్షను రాష్ట్రవ్యాప్తంగానున్న క్రీస్తు సంఘాలు కలిగున్నాయని తెలుస్తోంది. అందుకు సాదృశ్యంగానే ఇటువంటి సభలు ఏర్పాటు చేస్తున్నామని ఆయా నాయకులు చెబుతున్నారు. ఇప్పటివరకు డినామినేషన్లవారే సభలు జరిపేవారు. ఇకపై క్రీస్తు సంఘాలు జరిపే సభలు ఏలా ఉంటాయో చూడాల్సిందే.

RNI APTEL /2006/ 17980



# ఆదివారాన్ని నిర్లక్ష్యం చేస్తే..?

## - బిషప్ కె.ఆర్. సింగ్, (విశాఖ)

ఈ మధ్యే ఓ టివి ఛానళ్లో బిషప్ కె.ఆర్.సింగ్ మాట్లాడుతూ ఆదివారం ఆరాధనలు నిర్లక్ష్యం చేస్తే ప్రభువు దర్శనం దక్కదన్నారు. ఆదివారమే యేసు దర్శనం ఇచ్చారట. ఆదివారం ఆరాధన, సహవాసం పోగొట్టుకోరాదన్నది బిషప్ కె.ఆర్.సింగ్ బోధ సారాంశం. పోగొట్టుకున్న వారు భష్టులైపోతారన్నదే ఆ బోధ గూఢాంశం.

ఆదివారం లేక మరేరోజైనా ఆరాధనలుంటే వెళ్లుటమంచిది, దాన్ని మేం కాదనం.. ఎవరూ కాదనలేరు. నిజంగా దేవుని ఆరాధించు వారికి రోజులతో ఏం పని? ఆదివారాన్ని గూర్చి అధిక ప్రాధాన్యత ఇచ్చువారు.. వారి కుటుంబస్థుల్లో ఎందరు చర్చి అనే కట్టడంలో ఆ రోజు కన్పడుతున్నారు? అసలు బోధించువారే అనేకసార్లు ఆదివారంనాడు వారి చర్చిల్లో కన్పడరు! ఒకవేళ వారున్నా వారి భార్యాబిడ్డలుండరు!! ఇది నిజం కాదనగలరా? అంటే నాకూ సంతోషమే. అలా భార్యాబిడ్డలతో కనీసం వారానికోరోజు అదీ ఆదివారం నాడైనా చర్చిలో ఆరాధించే వారుండుట వారికి మంచిది. అదే ప్రతిదినం దేవుని ఆరాధిస్తే ఇంకెంత మంచిదో కదా అన్నదే నా అభిప్రాయం. ఆదివారంనాడు దేవునికో రెండు లేక మూడు గంటలు సమయం కేటాయించువారే ఎక్కువ. ఇక్కడో ప్రశ్న! ఆ రెండు లేక మూడు గంటల్లో 'వాక్యానికి' ఇచ్చే సమయమెంత? చెప్పిన 'వాక్యం'లో అనేక అసంబద్ధ విషయాలు కలగూరగంపలా కలిపుటెంతవరకు న్యాయం? అన్నీపోను 'దేవుని వాక్యానికి' సేవకులన్న వారు కేటాయించిన సమయం కొద్దిసేపేకదా! అదీకూడా మధ్యమధ్యలో సమయమైపోతుంది.. ముగించేస్తాను.. ముగించేస్తాను అంటున్న సేవకులే ఎక్కువగా లేరా? ఆలోచించాలి. దేవుడు తన్ను అలాగే ఆరాధించమన్నారా? అలా ఎప్పుడు ఎక్కడా చెప్పలేదు.

ఆదివారమని ఒకరు, శనివారమని ఒకరు. మాకు శెలవుదినం శుక్రవారం కాబట్టి శుక్రవారమే ఆరాధిస్తామని కొన్ని దేశాల వారు ఇలా ఎవరికి నచ్చినట్లు వారు ఆరాధించుట బిషప్ కె.ఆర్.సింగ్ ఎరుగకున్నారా?

వాదోపవాదాలు వద్దంటూ బోదిస్తూ, వాదోపవాదాలకు అవకాశమిచ్చు బోదలే బోధించుట ఎక్కువయ్యాయి. అందునా ఈ మధ్యకాలంలో టి.వి.ల్లో కన్పడే బోధకులు మరెక్కువగా ఉన్నారు. దేవుని వాక్యాన్ని బోధించండి.. మంచిదే! కాని లేనివి ఉన్నట్టు బోధించి విశ్వాసుల్లో గలిబిలికి కారణమవకండి. ఇది క్రైస్తవనాడు కోరిక.

గమనిక : దుర్బోధకుల పోటోలతో సహా వారి బోధను ప్రచురిస్తాం. దేవుని జ్ఞానంతో సరిపోలుస్తూ వారిది ఎంతటి ధుర్బోధో వివరిస్తాం. ఇది క్రైస్తవనాడు పాఠకులను ధుర్బోధల నుంచి కాపాడాలన్న సత్సంకల్పానికి మరో రుజువు.




మనలో చాలామందికి చాక్లెట్ హాని చేస్తుందనే తెలుసు. అలాగే విన్నాం కూడా. అదంతా తప్పని ఇప్పుడంటున్నారు. చాక్లెట్ తింటే కలిగే మేలుల్లో కొన్ని... చాక్లెట్‌లో కెఫిన్, కాపర్, కోకో, ఫాలీఫినాల్స్, సెరటోనిన్, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ వంటి శరీరానికి అవసరమయ్యే పదార్థాలున్నాయట.

☛ కెఫిన్... నరాల వ్యవస్థను సక్రమంగా ఉంచడమేగాక పటుత్వాన్ని పెంచుతుంది.

☛ కాపర్... శిరోజాలకు సౌందర్యాన్నిస్తుంది.

☛ కోకో... రక్తంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

☛ ఫాలీఫినాల్... యాంటీ యాక్సిడెంట్స్‌లా పనిచేస్తూ, గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.

☛ సెరటోనిన్... నాఢీ వ్యవస్థ పనితీరుకు దోహదపడుతుంది.

☛ కాల్షియం మెగ్నిషియం... ఇది ఎముకలకు దృఢత్వాన్నిస్తాయి.


☛ ఫాస్ఫరస్ ఐరన్... రక్తహీనత లేకుండా చూస్తాయి.

అబ్బో! చాక్లెట్ ఇంత ఉపయోగమా? అన్పించట్లేదూ! దేనిలోనైనా 'అతి' అనర్థాలకు దారితీస్తుందన్న పెద్దల మాట ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

# సువార్త సంగీత పండుగలు



**జూన్ 3,4 నారాయణపురం, యలమంచిలి:** పాస్టర్ ఎన్.మోజెస్ దంపతులు సువార్త సంగీత పండుగలు జరిపారు. యలమంచిలి దరి నారాయణపురం ఈ పండుగలకు వేదికైంది. సంగీతం వినిపించేందుకు డా॥ఎ.ఆర్.స్టీవెన్‌సన్, వాక్యం బోధించేందుకు అడ్డురోడ్డు క్రైస్ట్ సాల్వేషన్ చర్చి కాపరి డా॥ బి.డేవిడ్ కిరణ్‌కుమార్‌లు ఆహ్వానించబడ్డారు. రెండురోజుల ఈ పండుగల్లో స్థానిక, స్థానికేతరులెందరో పాల్గొన్నారు. బ్రదర్ తెరపల్లి శ్రీనివాస్ (కాలేబు) దంపతులు ఈ సభలకు ముఖ్య స్పాన్సర్స్‌గా ఉన్నారు. దేవుని కోసం ఏదైనా చేయాలన్న ఆసక్తి కలిగున్న ఆ దంపతుల కోరికను పాస్టర్ ఎన్. మోజెస్ దంపతులు ఈ పండుగల రూపేణ తీర్చారు. ఈ పండుగలలో దేవుని వాక్యంలో యవ్వనస్థులను బలపర్చేందుకు వై.యల్.రవిరాజును పాస్టర్ ఎన్.మోజెస్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. 'క్రైస్తవనాడు'లో వైయల్ రవిరాజు వ్రాస్తున్న 'దేవుని జ్ఞానం, మానవ విజ్ఞానం' శీర్షిక రాష్ట్రవ్యాప్తంగా దేవునిలో ఎందరినో బలపరుస్తుంది. అనేకులు ఆ సంగతిని మన ఎడిటర్ బ్రదర్ కనకరాజుకు తెలుపుతుంటారు. బ్రదర్ వైయల్ రవిరాజు క్రైస్తవనాడు ఎడిటర్ బ్రదర్ కనకరాజుకు పెద్ద కుమారుడు. రెండు రోజులు జరిగిన ఈ సువార్త సంగీత పండుగలలో ఎ.ఆర్.స్టీవెన్‌సన్ తన గాత్రంతో.. మాటలతో విశ్వాసులను ఆలోచింపజేసారు, ఆనందింపజేసారు. ఇక ప్రసంగీకులైన డా॥బి.డేవిడ్ కిరణ్‌కుమార్ యాకోబును గురించే రెండు రోజులూ వివరించారు. మొదటిరోజు విశాఖలో పాస్‌పోర్టు కార్యాలయంలో పనుచేస్తున్న సహోదరుడు సాక్ష్యం చెప్పారు. మరుసటి రోజు సభల స్పాన్సర్ అయిన శ్రీనివాసరావు(కాలేబు) సాక్ష్యాన్ని చెప్పారు.





వరుసగా.. డా. ఎ.ఆర్. స్టీవెన్ సన్, డా. బి. డేవిడ్ కిరణ్ కుమార్, దేవదాసు సరోజినీ దంపతులు, పాస్టర్ ఎన్. మోజెస్, ప్రోగ్రామ్ స్పాన్సర్ కాలేబు దంపతులు, సాక్ష్యం చెప్పిన బ్రదర్ & బ్రదర్ వై.ఎల్ రవిరాజు.

# బ్రదర్ కనకరాజుకు అభినందనలు

❊ ఇంతకు ముందెప్పుడూ కనీవినీ ఎరుగని బైబిలు వివరణలు

❊ లోకంలో ఎంతగొప్ప పేరున్నా వెరువక లేఖనాలను బట్టి వారి బోధలు తప్పని చెప్పి నిరూపించు రచనలు

❊ దేవునికి కావాల్సినవి చర్చిల పేరున కట్టడాలు కావని 'కుటుంబాలని' చెప్తూ దేవుని కోరికను వెల్లడి చేసే వ్రాతలు

❊ సేవలో నిజాయితీ, నిర్భయత్వం, వ్రాతల్లో నిబద్ధత

❊ కుటుంబపరంగా మీరిచ్చు శీర్షికలు సంచలనాలు

❊ ఇప్పటి వరకు ఎవరూ ఎక్కడా చెప్పని బైబిలు మర్మాలు ఆలవోకగా వివరించు రచనాశైలి

❊ 'క్రైస్తవనాడు' వచ్చిన తర్వాతే లోకానికి వెల్లడైన అనేక కొత్త సంగతులు..దేవుని ఘనపర్చే మాటలు

ఇలా ఇంకెన్నో చెప్పగలం బ్రదర్ కనకరాజు మరియు ఆయన కుటుంబం గురించి. క్రైస్తవనాడు పాఠకులమైనందుకు మేమెంతో సంతోషిస్తూ దేవునికి స్తోత్రములు చెల్లిస్తున్నాము.

*- రాష్ట్రవ్యాప్తంగానున్న వాక్యాసక్తులు మరియు క్రైస్తవనాడు పాఠకులు*

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**మల్టీకలర్‌లో వచ్చిన మే నెల క్రైస్తవనాడు పేపర్లోనున్న అనేక ఆశ్చర్యకర బైబిలు అంశాలను గూర్చి అభినందనలు వెల్లువెత్తాయి. అభినంధనలు తెలిపిన రాష్ట్రవ్యాప్తంగానున్న సహోదరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నా..- ఎడిటర్**


(2వ పేజీ తరువాయి...)

అంతకుపూర్వం ఎవరైనా స్వరాజ్యం సాధించాలంటే యుద్ధం చేయాల్సిందే.

గాంధీజీ ఎటువంటి యుద్ధం చేయకుండానే సత్యాగ్రహము వలనను ఇతరనేక అహింసా పద్దతులతోనూ స్వాతంత్ర్యము సాధించినట్లు మనకు తెలుసు. బ్రిటిష్ పాలకుల ముందు గాంధీజీ చూపిన సత్యాగ్రహ విధానం ప్రభువైన యేసుక్రీస్తు శిలువకు అప్పగింపబడక మునుపు చూపినట్లు మనం బైబిలును బట్టి తెలుసుకోవచ్చు. అందుకు అక్షర సాక్ష్యమే..

★ **ప్రధాన యాజకులును, పెద్దలును యేసుక్రీస్తు మీద నేరము మోపినప్పుడు ఆయన ప్రత్యుత్తరమియ్యలేదు. కాబట్టి అధిపతియైన పిలాతు నీమీద వీరెన్ని నేరములు మోపుచున్నారో నీవు వినలేదా? అని ఆయనను అడిగెను. అయితే ఆయన "యొకమాటకైనను" అతనికి ఉత్తర మియ్యలేదు గనుక అధిపతి మిక్కిలి ఆశ్చర్యపడెను.**

పై లేఖనంలో... దోషారోపణ జరిగినపుడు ఎవరైనా వాదించుట కద్దు. *10లో..*




## కృతజ్ఞతలు

రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది మా వివాహవార్షిక శుభాకాంక్షలు తెలిపారు. వారందరికీ మా కుటుంబ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నాం.


మా పిల్లలు మా గురించి వ్రాసినది ఎంతో బాగుందని పిల్లలను అభినందించారు.

దేవుడు 'క్రైస్తవనాడు' ద్వారా మమ్మల్నింతగా అనేకులకు దగ్గర చేసినందుకు 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నా. పాఠకులకు సహోదరులకు వందనములు తెలుపుతూ

*- మీ బ్రదర్ 'క్రైస్తవనాడు' కనకరాజు.*




## పిసిసి పీఠం బొత్స కైవసం




సాంప్రదాయానికి భిన్నంగా పిసిసి అధ్యక్ష పదవి రాష్ట్రమంత్రి, ఉత్తరాంధ్ర జిల్లాల నాయకులైన బొత్ససత్యనారాయణను వరించింది. ముఖ్యమంత్రి ఆంధ్రా ప్రాంతీయులైతే, పిసిసి అధ్యక్షపదవి తెలంగాణ ప్రాంతీయులకిచ్చే సాంప్రదాయం కాంగ్రెస్‌లో కొనసాగేది. ఈసారి రెండు పదవులూ ఆంధ్రా ప్రాంతం వారినే వరించుట దేనికి సంకేతమోనన్న చర్చలు జరుగుతున్నాయి. పిసిసి అధ్యక్షునిగా ప్రెస్‌మీట్‌లో తెలంగాణపై మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబంలో నుంచి వేరైపోయేందుకు తండ్రి తీసుకొన్న నిర్ణయాల్నే రాష్ట్ర విభజన పట్ల కేంద్రం తీసుకుంటుందన్నారు. కేంద్ర నిర్ణయమే నాకు శిరోధార్యమన్నారు. పార్టీలో అందర్నీ సమన్వయ పర్చుకుంటూ పార్టీని బలోపేతం చేయడానికే కృషి చేస్తానన్నారు. తమది ఉమ్మడి కుటుంబమేనని ప్రెస్‌మీట్‌లో చెప్పిన బొత్స మాటలు ఎందర్నో ఆలోచింపజేసాయి. ఈ రోజుల్లో 'ఉమ్మడికుటుంబం' అన్న పదమే వినుట కరువైపోయింది. "తన ఇంటి వారినే బాగుగా ఏలని వాడు దేవుని సంఘాన్ని ఏలాగున ఏలగలడు" అన్న బైబిల్లోగల దేవుని మాటే ఆయనకు ఆశీర్వాదాన్ని తెచ్చిందంటున్నారు బైబిలు పండితులు. ఆయన చిన్న కార్యకర్త నుంచి నాయకుల వరకు అందర్నీ పేరుపెట్టి పిలుస్తారని, అందర్నీ గుర్తుంచుకొని ఆప్యాయంగా మాట్లాడుతూ సహాయ సహకారాలందిస్తారన్నది ఆయన్నెరిగిన వారికి ఆయనపై ఉన్న అభిప్రాయం. ఇది ఉత్తరాంధ్ర వాసుల్లో అనేకులకు తెల్సిన సంగతే! విజయనగర ప్రాంతవాసులు చూస్తున్నదే.


## విద్యార్థులకు ఊరట

విద్యార్థుల బోధనా ఫీజులు, ఉపకార వేతనాలకు 'ఆధార్' కార్డు తప్పనిసరి అని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ఈ నెలాఖరుకు ప్రభుత్వం మరో 1000కోట్లు విడుదల చేస్తుందని మంత్రి చెప్పారు. అర్హత లేకుండా ఉపకార వేతనాలు పొందేందుకు ప్రయత్నించే కళాశాలలకు దండన తప్పదన్నారు. దీనికోసం ప్రత్యేకంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖలోగల 'ఇమ్మానుయేలు ఫార్మసీ' కళాశాల అదిలాబాద్ విద్యార్థుల పేర్లను చూపిందన్నారు. ఇకపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇటువంటి అవకతవకలపై నిఘా పెడుతుందన్నారు.

## ఇక ఆమరణ దీక్షే: అన్నాహజరే




కేంద్రానికి లోక్‌పాల్ బిల్లుపై ఆసక్తి లేదు. అందువల్లే తాత్సారం చేస్తూ దగా చేస్తుందన్నారు అన్నాహజారే. ఆగష్టు 16 నుంచి ఆమరణ దీక్ష చేస్తానన్నారాయన. ప్రాణాలు పోయినా లెక్కచేయనన్నారు. అన్నాహజారే కోరినట్లు బిల్లు అమలైతే సమాంతర ప్రభుత్వం నడిచేందుకు అవకాశముందంటూ కేంద్రం మెలికపెడుతుంది. ప్రధాని లోక్ పరిధిలోకి రావాలన్నది అన్నాహజారే కోరిక. కూడదన్నది కేంద్రం అభిప్రాయం. ఈ బిల్లు అమలైయ్యేనా? అన్న మీమాంశలోనే ప్రజలున్నారు.




## ఆధ్యాత్మిక కేంద్రం... అనుమానాలు!

'పుట్టపర్తి' – సత్యసాయిబాబాతో వెలుగులోకొచ్చిన ప్రాంతం. ఎందరికో ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లింది. సాయి మరణాంతరం ట్రస్ట్‌పై ఎన్నో అనుమానాలు అపోహలు వెల్లువెత్తుతున్నాయి. ధనప్రవాహానికైతే అంతు కన్పడుట్లేదు. తరలిపోతూ దొరుకుతున్న లక్షలాది రూపాయలకు లెక్కల్లేవు. ట్రస్ట్‌దంటారు కొందరు. మాకేసంబంధమూ లేదంటారు ట్రస్ట్‌వారు. దీనంతటికి కారణం? 15లో

## తెలంగాణ సిద్ధాంత కర్తగా పేరొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఇకలేరు



***జూన్ 21:*** తెలంగాణ కోసం 1952 నుంచి క్రియాశీల పాత్ర వహించిన ఉద్యమకారులు కొత్తపల్లి జయశంకర్. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికై ఈ మధ్య కాలంలో మరింత కృషిచేశారు. కాని ఆయన కల సాకారం అవుతుందో లేదో తెలియకుండానే లోకాన్ని వీడుట తెలంగాణ ప్రాంతీయులను కలచివేస్తుంది. ఆయన మృతి వలన కేసిఆర్ కంట కారిన కన్నీరును రాష్ట్రప్రజలు చూచారు.




(9వ పేజీ తరువాయి...)

ప్రభువైన యేసుక్రీస్తు అందుకు భిన్నంగా మౌనం వహించారు. ఆరోజుల్లోనే కాదు నేటి దినాల్లో కూడా ఎవరైనా మనపై నేరారోపణ చేస్తే ఊరుకుంటామా? ఊరుకోము. కాని యేసుక్రీస్తు నాడే మౌనం వహించుట ద్వారా ప్రపంచానికి సత్యాగ్రహాన్ని తెలియజెప్పారు. యేసు స్వస్థపరచిన వానిగా, బ్రతికించిన వానిగా మరెందరినో మంచి మార్గాన నడిపినవానిగా గుర్తింపబడ్డారు. అయినను ఆయన అధిపతి యెదుట "నేనురాజునే" అని తప్ప మరేమియు పలుకలేదని బైబిలునందు స్పష్టంగా గోచరిస్తుంది. మౌనంగా ఆయనుంటూనే తను అనుకున్నది సాధించినట్లు కనబడుతుంది. ఆయన బోధించినది దేవుని గూర్చిన జ్ఞానం. అది నేడు బైబిలు రూపంలో లోకాన విలసిల్లుతుందన్నది నిజం. ఆయన మౌనియై యెషయా ప్రవక్త ద్వారా పాతనిబంధనలో వ్రాయించిన లేఖనం నెరవేర్చారని గ్రహించాలి. ఆవిధంగా లేఖన నెరవేర్పుగావించి తాను నెరవేర్చాలనుకున్న దేవుని చిత్తాన్ని నెరవేర్చారు యేసు. తద్వారా దేవునికి ఇష్టమైన కుమారునిగా లోకాన ఆనాటి నుండి నేటివరకు గుర్తించబడ్డారు.. గుర్తించబడుతూనే ఉంటారు. యేసుక్రీస్తు మాదిరిగా దేవుని ఇష్టాన్ని ఎరిగి జీవించువారెవరైనా లోకాన ఉన్నతులుగా జీవిస్తారనేది నిర్వివాదాంశం. యేసుక్రీస్తు నెరవేర్చిన ప్రవచన లేఖనమేమిటో కూడా ఒకసారి చూద్దాం....

**★ అతడు దౌర్జన్యము నొందెను. భాదింపబడినను అతడు నోరు తెరువలేదు. వధకు తేబడు గొర్రెపిల్లయు బొచ్చు కత్తిరించువానియెదుట గొర్రెయు "మౌనముగా" యుండునట్లు అతడు నోరు తెరవలేదు.**

ఎవరైనా ప్రభువైన యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరించుట మతము మారుట కాదని గ్రహించాలి. మతాలు లోకాన మనమేర్ప రచుకున్నవే గానీ, దేవునిచే ఏర్పరచబడలేదని గ్రహించుకుందాం, మనందరికి దేవుడు ఒక్కడే! ఆయనే మనందరికి తండ్రియని బయల్పరచిన ప్రభువైన యేసుక్రీస్తుని 'మహోన్నతుని'గా మా జీవితాలలో స్తుతిస్తున్నాం. దేవునిని దేవునిగా మహిమపరచిన ప్రభువైన యేసుక్రీస్తు బోధలే క్రైస్తవులు నేడు లోకాన ప్రకటిస్తున్నారు. మిడిమిడి జ్ఞానం గల బోధకుల వలననే కొన్ని చోట్ల క్రీస్తు విమర్శింపబడుట జరుగుతుందని పండితులైన క్రైస్తవులు భావిస్తున్నారు. ఈ విషయమై బోధకులు కూడా దేశ సార్వభౌమత్వానికి గానీ, ప్రజల మనోభావాలను నొప్పించు విధంగా గానీ తమ బోధలు ఉండకుండేట్లు తగు జాగ్రత్త వహించాలి. ఇతర మతాల్ని గానీ, వారు ఆరాధించే వాటిని గానీ కించపరచు అధికారం ఎవ్వరికి లేదని గుర్తించాలి. అలా ఎవరైనా పొరపాటున ప్రవర్తిస్తే సరిచేసుకోవాలే గానీ వితండవాదాలకు దిగరాదు. బలవంతంగా ఎవ్వరూ ఎవ్వరినీ మార్చలేదని గుర్తెరగాలి. ప్రజల ఆలోచనాధోరణిని మంచివైపు మళ్లించుటకే ప్రయత్నించాలి. మానవత్వం మన ప్రతి అడుగులో కనబరచాలి. అప్పుడు మనమే లోకాన ఉన్నతులముగా గుర్తించబడగలం. అలాగున ప్రవర్తించు క్రైస్తవులందరు "మహోన్నతుడు" అయిన యేసుక్రీస్తును లోకాన బలంగా ప్రకటిస్తారు. దేవుడు మనకాశక్తిని నిరంతరం దయ చేస్తుందన్నందుకు 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవ/మైనారిటీ/పేద,బడుగు, బలహీనవర్గాల మరియు (EBC) ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినులకు

**శుభవార్త**

- **మీరు ఇంటర్మీడియట్ పాసైనారా! EMCET వ్రాయలేక పోయారా!లేక ర్యాంకు సాధించలేక పోయామని చింతుస్తున్నారా!**
- **లక్షలు వ్యయంచేసి లక్షల ఖరీదైన ఇంజనీరింగ్ విద్యపొందలేదని నిరుత్సాహంతో ఉన్నారా! అయితే దేవుని ప్రణాళిక మేర మీకోసం...**

క్రైస్తవులచే నిర్వహించబడుతున్న

**GDMM**

గురివిందపల్లి దేవానందం మేరి మెమోరియల్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ ఫర్ వుమెన్

**కృష్ణాజిల్లా, నందిగామ కేంద్రంగా దైవ ప్రేరణతో నిర్మించబడ్డ మహిళా ఇంజనీరింగ్ కాలేజి. గత నాలుగేళ్లగా ఆంధ్రప్రదేశ్‌లోనే ది బెస్ట్ ఇంజనీరింగ్ కాలేజీగా ప్రభుత్వంచే గుర్తించబడ్డ ఏకైక మహిళా ఇంజనీరింగ్ కాలేజి GDMM కాలేజి నందిగామ.**

తమిళనాడులోనే అత్యంత పేరెన్నికగన్న మన క్రైస్తవ ఇంజనీరింగ్ కళాశాల "కారుణ్య" కళాశాల ప్రేరణతో క్రైస్తవ భక్తి ప్రమాణాలతో ఇటు విద్యతోపాటు దైవభక్తిని దేశభక్తిని కూడా పాదుకొల్పేదిశగా, కాంపస్‌లోనే హాస్టల్ ఫెసిలిటీ, ఉదయ, సాయంకాలాలలో దైవ ప్రార్ధనలు , ఆదివారం ఆరాధనలకు పరిశుద్ధాత్మ నింపుదల గలిగిన అందమైన ఆలయప్రాంగణం కలిగి కాలేజి యజమాన్యం రెసిడెన్సి కూడా కాంపస్ ప్రాంగణంలోనే ఉండి కేవలం విద్యార్థినుల కోసం సోలార్ ఫెన్సింగ్‌తో పూర్తి భద్రతనిచ్చే ఆంధ్రప్రదేశ్‌లోనే ఏకైక విద్యాసంస్థ జి.డి.యం.యం.ఇంజనీరింగ్ మహిళాకాలేజి
ఈ కాలేజీనందు మీ పిల్లలను చేర్పించండి. భక్తి, శ్రద్ధలతోకూడిన ఉన్నత ప్రమాణాలతో మంచి ర్యాంకులతో ఇంజనీరింగ్ పూర్తి చేయండి. నేటి యువతకు మంచి భవిష్యత్ కల్పించండి.

క్రైస్తవ సంఘాలు, పెద్దలు మీమీ సంఘాల్లో మన GDMM కాలేజీని గూర్చి తెలియజేయండి. ఈ కాలేజి కొరకు ప్రార్థించండి. దైవసేవకులు విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళే రూటులో నందిగామలో కాలేజీని దర్శించి, ప్రార్థించి వెళ్ళవలసిందిగా మీకు మా ఆహ్వానం తెలియజేస్తున్నాం. రండి. ప్రార్థించండి. ఆశీర్వదించండి.

మరిన్ని వివరాలకు : **కవరు వెనుకపేజీ చూడగలరు.**


**గురివిందపల్లి దేవానందం మేరి మెమోరియల్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్&టెక్నాలజీ ఫర్ వుమెన్ (GDMM)**

మరిన్ని వివరాలకు: రామన్నపేట, నందిగామ, కృష్ణాజిల్లా

**Cell No: 9849202841, 9985103566, 8179133791**

e-mail : principalgdmm@gmail.com, website : www.gdmm.ac.in

# నిత్యజీవ ఆణిముత్యాలు



ప్రొఫెసర్ ఎఫ్రాయిమ్

✽ సువార్తికుడు పాత బట్టలు ధరించినా పర్వాలేదు గాని క్రొత్తక్రొత్త పుస్తకాలు కొనాలి. క్రొత్తక్రొత్త మర్మములు గ్రహించాలి. సమాజమునకు క్రొత్త క్రొత్త విషయాలు బోధించాలి.

✽ గ్రుడ్డివాడు అద్దమును నిరాకరించును, చెవిటివాడు మధురగానమును నిర్లక్ష్యము చేయును, నపుంసకుడు స్త్రీ - పురుషభేదమును గుర్తించడు. తన సంఘబోధకు అలవాటు పడినవాడు సత్యాసత్యములు లెక్కచేయడు.

✽ గురిలేని విశ్వాసము, శక్తిలేని భక్తి, ఆత్మానుభవము లేని సువార్త సేవ, పరిశుద్ధాత్మను రుచి చూడని సువార్తికుడు, సిద్దాంతములేని బోధ డుర్రే.

✽ ఒకరి ద్వేషాన్ని, కోపాన్ని మరియొకరి ద్వేషము కాని కోపము గాని జయించలేవు. జయించగల్గే శక్తి ఒక ప్రేమ మాత్రమే.

✽ ప్రార్థన విజ్ఞాపన పిదప ధ్యానములో ఎన్నో గొప్ప గొప్ప విషయాలు గ్రహింపునకు వస్తాయి.

✽ మన శత్రువు మనలను ధూషించుతూ హింసించుచున్నప్పుడు మనము నవ్వగల్గితే అతని ఆయుధాలను అపహరించినట్లే.

✽ పని భారాన్ని పది మందీ పంచుకుంటే చేసే పని ఎంతో తేలికయిపోతుంది.

✽ మనకు ఇతరులు మేలు చేసినప్పుడు పొందే ఆనందము కన్నా మనమే ఇతరులకు మేలు చేయగల్గినప్పుడు పొందే ఆనందమే మిన్న.

✽ శవానికి తగిలించిన ఆభరణాలు విలువ ఎటువంటిదో అయోగ్యులైనవారికి అభిషేకము అటువంటిదే.

✽ శత్రువు నోట తేనె మాటల కంటే మిత్రుని నోట గాయపు మాటలే మిన్న.

✽ ప్రేమ అన్నిటినీ జయిస్తుంది. అది విశ్వవిజేత. హృదయాలనైనా శాశ్వతముగా బంధించివేస్తుంది.

✽ విజయము ఓ ప్రయాణము, గమ్యము కాదు. ఘనవిజయమంటే చిరుచిరు విజయాల సముదాయమే.

✽ సత్యమునే నమ్మి సత్యవాక్కును ప్రకటించే సువార్తికుడు ధనము లేకపోయిననూ శ్రేష్టమైన వానిగ పరిగణింపబడును.

✽ మనము చేయు బోధపట్ల, ఆ పరమతండ్రి సన్నిధిలో యధార్థతపట్ల, అనుసరించు నీతిన్యాయముల పట్ల, వాక్యము యొక్క వెలుగులో మన హృదయము మన మీదనే నేరారోపణ చేయనిచో ఎవరు ఏమి అనుకున్నా, ఏమని అపవాదములు వేసినా నామట్టుకు నేనైతే "డోంట్‌కేర్".

✽ మనము మంచి పని చేసేటప్పుడు అపహాస్యములు, అవహేళనలు, అడ్డంకులు, అపనిందలు మామూలే. అది వాడి(సాతాను) అనుచరుల పని. మన పని ఆయన (యెహోవా) పని.

✽ పని చేయడము అలవాటైతే ఆ తరువాత అదిలేకుండా ఉండడం కష్టమగుతుంది. నా మట్టుకు నేను వ్రాతలకు అలవాటుపడ్డాను మరి వ్రాయకుండా ఉండలేను.

✽ ప్రతీ సత్యసువార్తికుడు అమరజీవులగుటకు తన జీవితమునకు గురిని, లక్ష్యమును పరము కొరకు కల్గి ఉండాలి. అవగమనలో వృధా వాంచలు పెరగకూడదు.

✽ తన గురించి మంచిగా చెప్పుటకు అనుచరులను తీర్చిదిద్దుకొనే నాయకులకన్నా వంటరి నాయకుడే మిన్న.

✽ మనతో సమానమైన వారిని సలహా అడుగుట ఆత్మీయ అనుభవముగల వారి సహాయము కోరుట జ్ఞాన లక్షణము.

✽ ఆత్మీయజ్ఞానము గలవారు సిద్ధాంతము గురించి చర్చించుకుంటారు. అజ్ఞానులు వారి వారి బలహీనతల గురించి హేళనగా మాట్లాడుకుంటారు. ఇది మామూలే.

✽ ఆత్మీయజీవితములో విశ్వాసము కొన్ని సార్లు నష్టమును తెచ్చినా మరికొన్ని సార్లు కష్టనష్టము కల్గించినా విశ్వసించక తప్పదు. విశ్వాసమును విడనాడు ఆత్మీయజీవితము నీరులేని మేఘము వంటిది.


అపో. అద్దంకి రంజిత్ ఓఫీర్

## అపో. అద్దంకి రంజిత్ ఓఫీర్ వివరణ వాక్యానుసారమా?

**ఇతర గ్రంథాల్లో ఉన్నవాటిని బట్టి క్రీస్తును బోధించుటను సమర్థించుకున్నారు. ఇది లేఖనానుకూలమా? కాదా? అన్న 'క్రైస్తవనాడు' ప్రకటనపై అనేకులు స్పందించారు. అందు యాళ్ల సోము రతన్ అరోరా ఒకరు. ఆయన రచించిన 'జ్ఞానఘోష' పుస్తకంలో ఈ అంశానికి సంబంధించిన ఓ భాగం కొద్దిపాటి మార్పులతో ఇస్తున్నాం. ఇక చదవండి...**


యాళ్ల సోము రతన్ అరోరా

# అన్ని గ్రంథాలు కూడా దేవుని మాటలేనా?

ఆధ్యాత్మికతకు సంబంధించి అనేక గ్రంథాలు ఈ ప్రపంచంలో మనకు లభ్యమౌతున్నాయి. వాటిని వారు తమ ప్రామాణిక గ్రంథాలుగా నమ్ముతున్నారు. మత సామరస్యం కోసం చాలామంది మాట్లాడుతూ అందరి దేవుళ్లూ సమానమేనని అన్ని గ్రంథాలు దైవ ప్రేరేపితాలేనని చెబుతున్నారు. కొంతమంది క్రైస్తవ బోధకులు కూడా ఇతర గ్రంథాలలోనికి చొరబడి బైబిలుతో సారూప్యము గల వాటిని చూపిసూ, వాటిలో యేసు వున్నాడని చెబుతున్నారు. ఇతర గ్రంథాలు కూడా క్రీస్తును గూర్చే సాక్ష్యమిస్తున్నాయని బోధిస్తున్నారు. ఇది నిజమా? అన్ని గ్రంథాలు మనం ఆరాధిస్తున్న దేవుడే వ్రాసాడా? దీనికి బైబిలు అంగీకరిస్తుందా? చూద్దాం.

దేవుని మాటలు ప్రపంచానికి పరిచయం చేయబడే విధానాన్ని గమనిస్తే **పూర్వకాలమందు నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాట్లాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను** (హెబ్రీ 1:1,2). ఈ వచనాన్ని బట్టి మన పూర్వీకులకు ప్రవక్తల ద్వారా దేవుని మాటలు అందాయని తెలిసింది. ఇంతకు ఎవరా ప్రవక్తలు? ఖచ్చితంగా బైబిలులో చెప్పబడిన దావీదు, మోషే, ఏలియా, యెషయా మొదలైన వారే తప్ప మరే ఇతర వ్యక్తులు కారన్నది గమనార్హం. యేసుక్రీస్తు గాని అపోస్తులులుగాని బోధించేటప్పుడు బైబిలులో గల పాత నిబంధనలో గల వాక్యాలనే ఎత్తి చూపేవారు తప్ప ఇతరుల గ్రంథాలను గూర్చి ఎప్పుడూ ప్రస్తావించలేదు. **పౌలు దేవుని రాజ్యమును గూర్చి పూర్తిగా సాక్ష్యమిచ్చుచూ, మోషే ధర్మ శాస్త్రములో నుండియు, ప్రవక్తలలో నుండియు సంగతులెత్తి యేసును గూర్చి వివరంగా బోధించుచూ వారిని ఒప్పించు చుండెను** (అపో. 28:23). పౌలు యేసును గూర్చి పూర్తిగా వెల్లడి పరచడానికి పాత నిబంధన గ్రంథాన్నే ప్రామాణికంగా ఎన్నుకున్నాడు తప్ప మరే ఇతర గ్రంథాల జోలికి పోలేదు. యేసు బోధయే పౌలుకు మాదిరి. **అంతట యేసు - మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్ని నెరవేరవలెనని నేను మీతో ఉండినపుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను** (లూకా 24:44). యేసు పల్కిన ఈ మాటలలో ఆయనను గూర్చిన వివరణ కేవలం బైబిలులో గల పాత నిబంధనలలోనే వున్నది. గాని మరే ఇతర గ్రంథంలో లేదని అర్థమగుచున్నది. ఒకవేళ ఇతర గ్రంథాలలో కూడా యేసును గూర్చిన వివరణ వుంటే ధర్మశాస్త్రము, కీర్తనలు, ప్రవక్తల గ్రంథాలతో పాటు ఇతర గ్రంథాలలో కూడా నన్ను గూర్చి వ్రాయబడినవి నెరవేరినవని అనాలి. కాని అసలు ఇతర గ్రంథాల ప్రస్తావన బైబిలులో లేనే లేదు. ప్రవక్తల ద్వారా మన పితరులకు దేవుని మాటలు అందాయి. తరువాత యేసు శరీరధారియైయున్న దినములలో దేవుని మాటలు ఆయన ద్వారా అందాయి. యేసుక్రీస్తు తన శిష్యులతో పలికిన మాటలను చూడండి.. **నేను మీతో చెప్పవలసిన అనేక సంగతులు కలవు. ఇప్పుడు మీరువాటిని సహింపలేరు. అయితే ఆయన అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును** (యోహాను 16:13). యేసు తన శిష్యులతో చెప్పవలసిన సంగతులు ఇంకనూ ఉన్నవి అంటున్నాడు. అయితే అప్పటికే ఇతరుల గ్రంథాలనేకం వ్రాయబడి ఉన్నాయి. ఒకవేళ ఆ గ్రంథాలు కూడా దైవ ప్రేరేపితాలైతే మరల చెప్పవలసిన సంగతులు ఇంకా వున్నాయని, వాటిని పరిశుద్ధాత్ముడు చెబుతాడని యేసు ఎందుకు చెబుతున్నాడు? అప్పటికే వ్రాయబడిన వాటినే చదువుకోమని చెప్పవచ్చు కదా! ఇశ్రాయేలీయులకు ఆ గ్రంథాలు అందుబాటులో లేని కారణంగా యేసు వారితో అలా చెప్పియుండవచ్చు అని కొందరు వాదించవచ్చు. లేకపోతే మానవులు జాతులుగా విభజింపబడిన కారణంగా వారందరికి తన్ను గూర్చి తెలుసుకొనేందుకు వాటిని దేవుడు ప్రామాణికంగా ఇచ్చాడని మరికొంతమంది వాదించవచ్చు. అటువంటి వారు కాస్త బైబిలు వాదనను వినవలసిందిగా విన్నవిస్తున్నాను.

**క్రీస్తు మర్మము ఇప్పుడు ఆత్మ మూలముగా దేవుని పరిశుద్ధులగు అపోస్తులులకును, ప్రవక్తలకును బయలు పరచబడియున్నట్టుగా పూర్వకాలములయందు మనుష్యులకు తెలియపరచబడలేదు** (ఎఫెసీ 3:5). క్రీస్తును గూర్చిన వివరణ బైబిలు వ్రాసిన ప్రవక్తలకు, అపోస్తులులకు మాత్రమే బయలు పరచబడింది కాని అంతకు ముందున్న వారికి బయలు పరచబడలేదని స్పష్టంగా పై వచనంలో వ్రాయబడింది. అలాగైతే క్రీస్తుకు పూర్వమే వ్రాయబడిన ఇతర గ్రంథాలలో యేసును గూర్చిన వివరణ ఎలా వుంటుంది? వుండే అవకాశమే లేదు. మరో వాక్యాన్ని చూడండి. **దేవుని వాక్యమును, అనగా యుగములలోను, తరములలోను మరుగు చేయబడి యున్న మర్మమును సంపూర్ణముగా ప్రకటించుటకు మీ నిమిత్తము నాకు అప్పగింపబడిన దేవుని ఏర్పాటు ప్రకారం...**(కొలస్సీ 1:25). ఈ వచనాన్ని బట్టి పౌలుకు మునుపున్న కాలంలో వాక్యము కొంత మరుగు చేయబడియున్నదని మనకు అర్థమగుచున్నది. ఎవరికి మరుగు చేయబడింది? సమస్త మానవాళికి మరుగు చేయబడింది. ఎందుకంటే తరములలో, యుగములలో అంటున్నాడంటే, పూర్వకాలమందున్న మానవ జాతికంతా మరుగైయుందని అర్థం. ఆ మరుగైయున్న వాక్యాన్ని దేవుడు పౌలు ద్వారా వెల్లడి చేసాడని మనకు అర్థమైంది. మరి ఇంతకు ముందే వెల్లడి అయిన గ్రంథాలేవైనా ఎలా దైవ ప్రేరేపితాలు అవుతాయి? ఖచ్చితంగా కావన్నది ఎవరైనా గ్రహించగలరు. అందువల్ల తన్ను గూర్చి ప్రవక్తల ద్వారా అపోస్తులుల ద్వారా దేవుడు మానవాళికి చెప్పేసాడని బైబిలు సాక్ష్యమిస్తుంది. **దేవుడు తన పరిశుద్ధులకు తెలియపరచగోరియుప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను** (కొలస్సీ 1: 27). **దేవదూతల ద్వారా పలకబడిన వాక్యము స్థిరపరచబడినందున...** (హెబ్రీ 2:2). ఈ వాక్యములను బట్టి దేవుడు మానవులకు తెలియపరచవలసిన వాక్యాన్నంతా తెలియపరచేసాడని స్పష్టమైంది. అందుకే ప్రకటన గ్రంథం చివరిలో ఏమీ కలుపవద్దని, ఏమీ తీసివేయవద్దని చెప్పాడు. ఏమీ కలుపవద్దు అంటున్నాడంటే అంతా స్థిరపరచబడి పోయిందన్న మాట. మరో వాక్యం చూడండి **ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము...** (యూదా 3). ఈ వచనం ప్రకారం బోధంతా ఒక్కసారే అప్పగింపబడిందని అనగా ఇక మరలా రెండవ సారి బోధింపబడదని, అప్పగింపబడదని స్పష్టమైంది. అదే ఈ రోజున మన చేతిలో నున్న బైబిలు. కాబట్టి మరల రెండవ సారి చెప్పవలసిన పని లేదని గ్రహించాలి. అందువల్ల ఈ వాక్యానికి ఏమి కలుపకూడదన్న దేవుని చిత్తానికి మనం విధేయులమవాలి. సుమారుగా క్రీ.శ. 95లో వాక్యాన్ని పూర్తి చేసిన దేవుడు తరువాత మరల ఎందుకు వ్రాస్తాడు? ఏమి కలుపవద్దని చెప్పిన దేవుడు మరల ఎందుకు చెపుతాడు? చెప్పే అవకాశమే లేదు. కాబట్టి బైబిలు ప్రకారం ఇతర గ్రంథాలు దైవ ప్రేరేపితాలు కావని ఎరుగుట క్రైస్తవులకెంతో ప్రాముఖ్యం.

దేవుని మాటలను ప్రజలకు పరిచయం చేయడంలో దేవుడు ఒక ప్రత్యేక పద్ధతిని పాటించాడు. ప్రారంభంలో కొంతమంది వ్యక్తుల ద్వారా దేవుడు తన మాటలను వెల్లడి పరిచాడు. వారే హానోకు, నోవాహు, అబ్రహాము మొదలైనవారు తరువాత తనను గూర్చి వెల్లడి పర్చుకోడానికి, తన మాటలను ప్రపంచానికి చెప్పడానికి ఒక జాతిని దేవుడు ఎన్నుకున్నాడు. వారే ఇశ్రాయేలీయులు. మొదటిగా ఇశ్రాయేలీయులకు దేవుడు తన మాటలు చెప్పి వారి ద్వారా అందరికి తెలియచేయాలనేదే దేవుని ప్రణాళిక. **నీయందు అన్యజనులందరును ఆశీర్వదింపబడుదురు అని అబ్రహామునకు సువార్తను ముందుగా ప్రకటించెను** (గలతి 3:8). ఈ వచనంలో నీ యందు అనగా అబ్రహాము సంతతి యందు అనగా ఇశ్రాయేలీయుల ద్వారా ఇతరులకు వాక్యము అందాలనేదే దైవ ప్రణాళిక అన్నది గమనించగలం. **దేవుని వాక్యము మొదట మీకు (ఇశ్రాయేలీయులకు) చెప్పుట ఆవశ్యకమే,** (అపో. 13:46). **మొదటిది, దేవోక్తులు యూదుల పరము చేయబడెను** (రోమా 3:2). పై వచనాలను బట్టి మొదటిగా దేవుని వాక్యము ఇశ్రాయేలీయులకు అందినది అని మనకు అర్థమైంది. ఇశ్రాయేలీయుల ద్వారానే సువార్త ప్రపంచానికి తెలియ చేయాలనేదే దైవ ప్రణాళిక గనుకనే యేసు క్రీస్తు ఇశ్రాయేలీయుడుగా పుట్టడానికి కారణమైంది.

ఇతరులకు దేవుడు తన వాక్యాన్ని చెప్పలేదంటున్నారు. అయితే మరి బైబిల్లో పాతనిబంధనలోగల బిలాము ఇశ్రాయేలీయుడు కాదు. ఆయన్ని దేవుడు ప్రవక్తగా ఎన్నుకున్నాడు. అలాగే ప్రపంచవ్యాప్తంగానున్న అనేకమందిని ఎన్ను కోవచ్చున్నదానికి బిలామును ప్రవక్తగా ఎన్నుకోవడం అనేది ఒక ప్రత్యేకమైన పరిస్థితి. ప్రత్యేకమైన పరిస్థితులను ప్రత్యేకంగానే చూడాలి. అందున్న దైవ చిత్తాన్ని ఎరగాలి. దేవుడేర్పర్చుకొనిన ఇశ్రాయే లీయులను నాశనం చేయాలని ఆనాటి బాలాకు రాజు ప్రయత్నిస్తున్నపుడు, ఆ గోత్రంలోనే యేసు పుడతాడు గనుక ఇశ్రాయేలీయులను నాశనం చేయడం ఎవరి తరము కాదనే సంగతిని బాలాకుకు తెలియచేయాలని మాత్రమే బిలామును దేవుడు ప్రవక్తగా ఎన్నుకున్నాడు. అలాగే బిలాముకు బుద్ధి చెప్పడానికి దేవుడు గాడిదను ఎన్నుకున్నాడు. అలాగని గాడిదలన్నీ మాట్లాడతాయా? మాట్లాడవు. ఇటువంటివన్నీ ప్రత్యేకమైన సంధర్భాలు. అవి అప్పటికి మాత్రమే వర్తిస్తాయి తప్ప అలా కొనసాగవన్నది గమనించాలి.

ఒకవేళ అన్ని గ్రంథాలు దైవ ప్రేరేపితాలే అయితే అన్నీ ఒకేలా వుండాలి. కాని అలా లేవు. కొన్ని విషయాలలో సారూప్యతున్నా అనేక సంగతులు భిన్నంగా ఉన్నాయి. బైబిలులో మొదటి పుస్తకం క్రీ.పూ. 1500లలో వ్రాయబడింది. చివరి పుస్తకం సుమారుగా క్రీ.శ. 95లో వ్రాయబడింది. బైబిలును సుమారుగా నలభై మంది వ్రాసారు. ఇంత కాలవ్యవధిలో ఇంతమంది వ్రాసినా బైబిలంతా ఒకే విధంగా

# అన్ని గ్రంథాలు కూడా దేవుని మాటలేనా?

వుంది. ఎందుకంటే అన్ని కాలాల్లో అందరి చేత వ్రాయించిన వాడు దేవుడు కనుక. **దేవుడు నమ్మదగిన వాడు గనుక మేము మీకు చెప్పిన వాక్యము అవునని చెప్పి కాదనునట్టుగా ఉండలేదు** (2 కొరింథీ 1:18). ఎవరికి చెప్పినా ఎప్పుడు చెప్పినా దేవుడు ఒకేలా చెపుతాడు తప్ప రకరకాలుగా చెప్పడు. విగ్రహారాధనను బైబిలు వ్యతిరేకిస్తుంది. ఇతర గ్రంథాలనేకం సమర్థిస్తాయి. దేవతలు అనేవి లేవని, అవి వట్టివని వాటిని ఆరాధించకూడదని బైబిలు చెపుతుంది. ఇతరులు భక్తి శ్రద్ధలతో ఆరాధించు దేవుళ్లు, దేవతలు అనేకం. ఆయా దేవుళ్లు, దేవతల అనుగ్రహము వలెననే తాను కోరుకొనిన భోగములను అతడు తప్పక పొందగలడన్నది ఇతరుల నమ్మకం. బైబిలు అందుకు వ్యతిరేకిస్తుంది. అలాగే మనిషికి ఈ భూమి మీద ఒకే జన్మ వుంటుందని, ఈ జీవితంలో మనం జీవించే విధానాన్ని బట్టి పరదైసుకో, పాతాళానికో వెళ్తామని బైబిలు చెబుతుంటే, అనేక జన్మలున్నాయని ఇతరులు చెబుతుంటారు. అనేక జన్మల పిదప జ్ఞానియైన వాడు సర్వమూ దేవుని మయమే అని భావించి దేవుని శరణు పొందుతారన్నది వారి నమ్మకం. అట్టివారు లభించుట అరుదన్నది వారి నమ్మకమే. ఇక యేసుక్రీస్తు దేవుని కుమారుడని, మానవాళి పాపక్షమాపణకై ఆయన శిలువలో మరణించాడని బైబిలులో అనేక వాక్యాలు చెబుతుంటే,ఇతరుల్లో అనేకులు యేసుక్రీస్తు దైవత్వాన్ని వ్యతిరేకిస్తారు. ఆయన సిలువ మరణాన్ని అంగీకరించరు. దేవుడు ఒక్కడే. ఆయన అద్వితీయుడు. ఆయనకు సంతానం ఎవరూ లేరు. ఆయనకు ఒక జీవితసహచరి అంటూ లేనప్పుడు ఆయనకు కొడుకు ఎలా పుడతారు? అని ప్రశ్నిస్తారు. అలాగే ముగ్గురిలో దేవుడు ఒక్కడన్నవారు అవిశ్వాసానికి పాల్పడినట్లే అంటారు. మరియు పుత్రుడు యేసు ఓ ప్రవక్త మాత్రమేనని కూడా అంటారు. యేసుకు పూర్వమే ఎందరో ప్రవక్తలు గతించారని చెబుతారు. యేసును వారు చంపారంటారే గాని వాస్తవానికి వారు ఆయనను చంపనూ లేదు, శిలువపైకి ఎక్కించనూ లేదంటారు. కాని ఆ విషయంలో వారు భ్రమకు గురి చేయబడ్డారు. వీనిని గురించి వారికి అసలు ఏమీ తెలియదు. వారు కేవలం ఊహనే అనుసరిస్తున్నారు. వారు యేసును నిశ్చయంగా చంపలేదు. ఇలా బైబిలుకు వ్యతిరేకంగా ఇతరుల వాదాలు ఎన్నో ఉన్నాయి. ఇతర గ్రంథాల్లో బైబిలుకు అనేక విషయాలలో వ్యతిరేకంగా ఉంటే అవి దైవ ప్రేరేపితాలని ఎలా అనగలం! బైబిలు ప్రకారంగా బైబిలు తప్ప మరే ఇతర గ్రంథాలు దైవ ప్రేరేపితాలు కావని పాఠకులు గమనించాలి. నకిలీ వస్తువు, నాణ్యమైన వస్తువు చూడటానికి ఒకేలా వుంటాయి. అలాగని నకిలీ వస్తువును వాడితే మనం మోసపోతాం. అక్కడక్కడా కొద్దిగా సారూప్యతను చూపించి అసలైన దేవున్ని దూరం చేయాలనే సాతాను ఆలోచనా ఫలితమే ఇన్ని రకాల తప్పుడు బోధలు దేవుని గురించి ఈ లోకంలో చోటు చేసుకున్నాయి. **అబద్ధమాడవద్దు, దొంగిలవద్దు, వ్యభిచరింపవద్దు అనే మంచి మాటలు హేతువాదుల సాహిత్యంలో కూడా వుంటాయి. అలాగని అవి కూడా దేవుడే వ్రాసాడు అనడం సబబుకాదు కదా!** అన్ని గ్రంథాలు దైవ ప్రేరేపితాలే అయితే సర్వలోకానికి వెళ్లి సువార్త ప్రకటించవలసిన అవసరత లేనే లేదు. అన్ని గ్రంథాలు ఒక్కటే కదా! మీరే మా మతంలోకి మారిపొండి అని క్రైస్తవేతరులు చెబితే మన సమాధానమేమిటి?

ఇక క్రైస్తవులనబడేవారు బైబిలునే తప్ప ఏ ఇతర గ్రంథాలను బోధింపకూడదు. అవి తప్పు అని గాని ఒప్పు అని గాని చెప్పరాదు. ఒకసారి పౌలు బోధనా విధానాన్ని చూడండి. **అతడు దేవుని రాజ్యమును గూర్చి పూర్తిగా సాక్ష్యమిచ్చుచు, మోషే ధర్మశాస్త్రములో నుండియు, ప్రవక్తలలోనుండియు సంగతులెత్తి యేసును గూర్చి వివరంగా బోధించుచు వారిని ఒప్పించుచుండెను** (అపొ. 28:23). **ప్రవక్తలును మోషేయు ముందుగా చెప్పినవి కాక మరి ఏమియు చెప్పక, అల్పులకును ఘనులకును సాక్ష్యమిచ్చుచుంటిని** (అపొ.26:23). ప్రతి క్రైస్తవుడు పౌలు బోధనా విధానాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. యేసును గూర్చి వ్రాయబడిన ఏకైక గ్రంథమైన బైబిలును మాత్రమే ప్రపంచానికి చాలించాలి. **దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకులవలె ఉండక...** (2 కొరింథీ 2:17), బైబిలును మాత్రమే ప్రపంచానికి బోధించి రక్షణలోనికి నడిపించాలి. అలా కానివారు శిక్షకు పాత్రులౌతారు.

(రచయిత యాళ్ల సోము రతన్ అరోరా వ్రాసిన ఈ వివరణలో కొన్ని మార్పులు, చేర్పులు చేసాము. అందుక్కారణం క్రైస్తవనాడు మొదట్నుంచి పాటిస్తున్న నియమమేనన్నది గమనించాలని కోరుతున్నాం. ఈ వివరణపై ఎవరైనా స్పందించొచ్చు. వారి స్పందనను క్రైస్తవనాడు తదుపరి సంచికల్లో ప్రచురిస్తుంది. అందుక్కారణం క్రైస్తవనాడు పాఠకులందరూ సర్వసత్యాన్ని ఎరగాలన్న సదుద్దేశమే. - ఎడిటర్)

**శరీరధారి దేవుడా?!**

**సంచలనాత్మక వివరణ జూలై క్రైస్తవనాడులో...**

చదవండి! చదివించండి!! అనేకులతో పంచుకోండి!!!

# దేవుని ఆశీర్వాదం 'క్రైస్తవనాడు' పొందుటకోకారణం

దేవుడు త్వరలో 'క్రైస్తవనాడు' పేపరును 6వ సంవత్సరంలో ప్రవేశింపజేస్తున్నారు. అందును బట్టి మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. మీరంతా సహకరించుటా అందులో ఓ భాగమే. 'క్రైస్తవనాడు' కుటుంబ ప్రార్థనల్లో మీ అందరిని గుర్తుచేసుకుంటున్నామని చెప్పుటకు ఎంతో సంతోషిస్తున్నాం. 'క్రైస్తవనాడు' సువార్తను ప్రకటించుటలో ముందుంటుంది. అదే మనందరికి ఆశీర్వాదకారణం. ప్రార్థనలో మనమేమడిగినా దేవుడు వెంటనే దయచేస్తున్నారు. అందును బట్టి 'దేవునికి స్తోత్రము'. సువార్త ప్రకటించుట వలన 'క్రైస్తవనాడు'కు ఇట్టి ఆధిక్యత వచ్చింది. అందువల్లే ఎవరికైనా మేం చెప్పేదొకటే. 'క్రైస్తవనాడు' పరిచర్యలో మీరు భాగస్థులైన తరువాత, అవకముందున్న పరిస్థితులను ఓసారి బేరీజు వేసుకొని చూసుకోమంటున్నాం. ఆశ్చర్యకర మార్పు తప్పక మీకు కన్పడుతుంది. అందుక్కారణం సువార్త ప్రకటించు 'క్రైస్తవనాడు'కు మీరు సహకరించుటేనని మరోసారి తెలియజేస్తున్నాం. 'క్రైస్తవనాడు'కు ఎవరేమిచ్చినా అది కేవలం 'క్రైస్తవనాడు' విస్తరణకు మాత్రమే వాడతామన్నది దేవుని యెదుట మేము చెప్పగలుగుతున్న సాక్ష్యం. అలాగే నా కుమారులు 'లోకంలో' పనిచేస్తూ సంపాదించిన సొమ్ములో కొంత 'క్రైస్తవనాడు' పరిచర్యకే వాడుతున్నాం. తద్వారా మేము మేలు పొందుటయే గాక అనేకులను పురిగొల్పుతు మేలు పొందేట్లు చేయగలుగుతున్నాం. ఈ విషయంలో ఎవరికైనా సందేహముంటే 'వచ్చి చూడుడి' అనగల సత్తాను దేవుడు మాకూ ఇచ్చినందుకు 'దేవునికి స్తోత్రము'. 6వ సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భాన మీ రచనలు, శుభాకాంక్షలు, అడ్వర్టైజ్‌మెంట్‌లు ఎప్పటివలె అందిస్తారని ఆశిస్తూ.. -ఎడిటర్

# బొంకూరి బొంకులు?



డా॥బొంకూరి జాన్, (ఇనిస్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజీ, హైద్రాబాద్) వ్రాసిన పుస్తకాల్లో కొన్ని విషయాలు అనేకుల మనోభావాలను దెబ్బతీసేవిగా ఉన్నాయన్నది అనేకుల ఆరోపణ. అవేగాక ఆయన ముందు మాట వ్రాసిన 'పౌలు దృష్టిలో దేవుడు ఎవరు? యేసు ఎవరు?' పుస్తకంలో ఉన్న విషయాలు కూడా చాలా అసంబద్ధంగానే ఉన్నాయంటున్నారు అనేక కాపరుల్లు. ఈ పుస్తకాన్ని ముహమ్మద్ నూరుద్దీన్ ప్రకాష్ అనే ముస్లిం వ్రాసారు. ఈయన కలం పేరు ప్రకాష్ అట. ఈ పుస్తకానికి క్రైస్తవుడైన డా॥బి.జాన్ ముందు వ్రాయుటే గాక సమర్థించుటను తప్పపడుతున్నారు. 'క్రైస్తవనాడు' దృష్టికి వచ్చిన ఈ విషయంపై పాఠకులకు తద్వారా అందరికీ 'సత్యమేంటో' తెలియజేయాలనుకుంటున్నాం. దుర్బోధలను ఖండించాల్సి అవసరం అందరికీ ఉంది. సమాజంలో గొప్పలకు ప్రాకులాడే వారిలోనే ఇటువంటి పోకడలు కన్పడతాయి. తమ ఆధిక్యతలను కనబర్చుకొనేందుకు లేఖనాలను గ్రహించక తమ ఇష్టానుసారంగా బోధిస్తుంటారు. ఎవరేం బోధించినా అవి 'లేఖన భావములను' తెలియజేయాలేగాని విరుద్ధంగా ఉండరారు. బోధలే అనేకులను పరలోకానికైనా, నరకానికైనా చేర్చుతాయన్నది ప్రతీ బోధకులు గుర్తించాలి. మొదట్లో బోధించేసాం, ఇంకిప్పుడేం మారుస్తాం, మార్చితే పరువు పోతుందన్న అవిధేయతకు బోధకులు తావీయరాదు.

డా॥బొంకూరి జాన్, ముహమ్మద్ నూరుద్దీన్ ప్రకాష్ వారి పుస్తకాల్లో వ్రాసిన సంగతులపై వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో ఇస్తాం. చదవండి! చదివించండి!! సర్వసత్యమేంటో ఎరిగి మరనేకులకు తెలపండి!!!

- బ్రదర్ వై.కనకరాజు

**ట్రస్ట్‌లు, హోమ్‌లు అనాథలకు సేవ చేసేందుకా? లేక మీ కుటుంబ సంక్షేమాలకై డబ్బు పోగేసుకొనేందుకా?-వైకెయార్**

# క్రైస్తవనాడు ఆధిక్యతల్లో కొన్ని....

❖ ఎవరైనా ఎంతటివారైనా తండ్రియైన దేవుని, యేసుక్రీస్తుని విమర్శిస్తే తక్షణం స్పందిస్తాం. వారికి తగు జవాబిస్తూ... మిగితా వారిని జాగరూకులను గావిస్తాం.

❖ కుటుంబస్థులందరూ... కూతురు, అల్లునితో సహా దేవునిని తమ రచనలతో... మాటలతో ఇతరులకు తెలిపేవారే.

❖ మమ్మల్ని ఎవరేం అనుకున్నా... కించపరిచేట్లు ప్రవర్తించినా వారిని ప్రేమిస్తాం. ఇంటికొస్తే ఆదరిస్తాం.

❖ ధన సంపాదనయందు ఆపేక్షలో చచ్చినవారమై.. దైవవాక్యసంపాదనలో ఆసక్తి కలిగున్నవారం. అందులోనే జీవిస్తున్నవారం. ఈ విషయంలో ఎవరైనా, ఎప్పుడైనా వచ్చి చూడుడి అనగలం. అలాగే మా రాతలెట్టివో మా జీవితాలు అట్టివే.

❖ 'లోకంలో' మా పిల్లలు కష్టపడి సంపాదిస్తారు. మేమంతా ఏకీభవించి దాన్ని మేమెంతో ఇష్టంగా 'క్రైస్తవనాడు' పరిచర్యల్లో వాడేస్తాం.

❖ సహోదరులు ఇచ్చిందాన్ని కూడా 'క్రైస్తవనాడు' విస్తరించుటకు అవసరమయ్యే ప్రతీది కూర్చేందుకు మాత్రమే వాడతాం.

❖ గోడమీద పిల్లి వాటంగా 'క్రీస్తుని' అగుపర్చని పేరుతో గాక, పేరులోనే క్రైస్తవ పేపరని తెలుపుతుంది. తద్వారా క్రీస్తుని లోకానికి ప్రస్ఫుటంగా కనబరుస్తుంది.

❖ అందువల్ల అయితే క్రైస్తవులకు లేకుంటే క్రైస్తవేతరులకు అన్న చందాన బతుకీడ్వదు. అట్టి రెండునాల్కల ధోరణి కన్పరుస్తూ లోకాధికారాలకై వెంపర్లాడదు.

❖ లేఖనాలకు వ్యతిరేకంగా ఎవరు బోధించినా.. వారెంతటివారైనా ఖాతరు చెయ్యని స్వభావం క్రైస్తవనాడు సొంతం.

❖ బైబిలు పక్షాన నిలబడి ఘన వివరణలు ఇచ్చే సత్తా / దమ్మున్న పేపరు కాబట్టి మీరు అభిమానిస్తున్నారు.. ప్రార్థిస్తున్నారు. 'క్రైస్తవనాడు'కు అదీ ఓ ఆదరణే.

❖ దేవునిలో జంకు బొంకుల్లేని స్థితి. దేవుని ప్రేమ, క్రీస్తు కృప పరిశుద్ధాత్మని అన్యోన్య సహవాసం మరియు వాక్యాసక్తిగల పాఠక కుటుంబాల ఆదరణే క్రైస్తవనాడు ఘనతకు కారణం.

❖ బైబిలు చెప్పినట్లే.. దైవ నిగూఢాంశాలేగాక ఇతర అంశాలను తెలుపుతూ పాఠకులను బలపరుస్తుంది.

**పాస్టర్లకు పాస్‌పోర్టు ఎందుకు? బోధించేందుకు విదేశాలు వెళ్లాలా?**
**విదేశాలు వెళ్లేది అడుక్కొనేందుకు కాదా? ఇలాంటి ప్రశ్నలు ఎన్నో విశ్వాసుల్లో సంచరిస్తున్నాయి.**

(వివరణ తదుపరి క్రైస్తవనాడుల్లో)

# యుగసమాప్తి

## END OF THE WORLD

యం.యస్. విలియమ్స్



ఆయన ఒలీవ కొండమీద కూర్చుండి యున్నప్పుడు శిష్యులాయన యొద్దకు ఏకాంతముగా వచ్చి – ఇవి ఎప్పుడు జరుగును ? నీ రాకడకును ఈ యుగ సమాప్తికిని సూచన లేవి? మత్తయి 24:3

**యుగ సమాప్తి** లేదా **యుగాంతము** నేటి ప్రపంచాన్ని భయంతో వణికిస్తున్న బర్నింగ్ ప్రోబ్లమ్. అరిస్టాటిల్ మొదలు ఆది అపోస్తులుల ఋజువుల వరకు, చార్లెస్ డార్విన్ మొదలు సామాన్యశాస్త్ర ఉపాధ్యాయని వరకు సృష్టి దాని అవిర్భము – దాని అంతము నిఘూఢాంశముగానే మిగిలిపోయింది. ధియో ప్రాస్టెస్ మొదలు – లిన్నేయస్ వరకు జీవశాస్త్ర పరిశోధనలు చేసి చెప్పుచున్న వార్ని విని చదివి పాసయ్యి జీవనోపాధిని జరుపుకొనుచున్నావార్ని నేటి ఉక్కిరి బిక్కిరి చేయుచునేయున్నవి. సృష్టి మర్మమని, సృష్టి రహస్యమని, సృష్టి నిర్మాణమని, సృష్టి అవిర్భవమని కోట్లాది రచనలు, కావ్యములు వ్రాయబడినవి వాటిని చదువుటకు జీవితకాలం సరిపోదు. బైబిలునందు హెబ్రీయులకు వ్రాసిన ప్రతికలో దైవజ్ఞుడును అపోస్తులుడైన పౌలు భక్తుడు యిలాగు వ్రాసాడు "పూర్వ కాలమందు నానా సమయములలోను (నానాభాగములుగా) నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులలో మాటలాడిన దేవుడు, ఈ దినముల అంత మందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారిని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను (యుగములను) నియమించెను. ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును (ప్రతిబింబమును) ఆయన తత్వము యొక్క మూర్తి మంతమునైయుండి, తన మహాత్తు గల మాట చేత సత్యమును నిర్వహించుచు పాపముల విషయములో శుద్ధీకరణముతానే చేసి దేవదూతల కంటే అంత శ్రేష్టుడై, ఉన్నతలోకమందు మహామహుడగు దేవుని కుడి పార్శ్యమున కూర్చుండెను – హెబ్రీ 1:1–4.

దేవుడు నిత్యుడు, అమర్త్యుడు, విశ్వకర్త, విశ్వస్వరూడు, సర్వలోక జగన్నాధుడు, సర్వసృష్టి కర్త, సర్వేశ్వరుడు, సకల చరాచరుడు, సర్యాంతర్యామి, సర్వజ్ఞాని, సర్వోన్నతుడు, సృష్టి నిర్మాణమునకు సృష్టి ముగింపునకు కర్త. 2012 డిశంబరు 21న యుగాంతము అని ప్రపంచ శాస్త్రజ్ఞులు చెప్పిచున్న. లేక టి.వి.లలో చూపించుచున్న విషయములు ఎంత వరకు నమ్మవలెననెడిది పరిశుద్ధ లేఖనము బైబిలు ఆధ్యారముగా మనము కొన్ని గమనించాలి. యేసుప్రభువు చెప్పారు "లోకమును దాని పోకడను మీరు జాగ్రత్తగా పరిశీలించాలి" ఆయన మాటలు ముమ్మాటికి సత్యము – ఎలయనగా "ఆయన చెప్పారు – చేసారు,

శిష్యులకు నేర్పారు – ఆచరించమన్నారు – కొందరు చెప్పుదరు గాని వారు చేయరు, కొందరు బోధించుదురు గాని పాటించరు – సార్వత్రికి క్రైస్తవ సంఘములు ప్రభువు వచ్చి వెళ్లిన యీ రెండు వేల పదకొండు సంవత్సరములనుండి నలిగిపోవుచునేయున్నది. – ఏది సత్యమో – ఏది అసత్యమో, ఏది నిజమో ఏది అబద్ధమో ఏది జరుగునో ఏది జరగదో ఎవ్వరు ఊహించ వేయకున్నారు. హింధూ సైద్ధాంతికలను ఆలోశిస్తే కృతయుగము, ద్వాపర యుగము, త్రేతాయుగము చివరకు మనము కలియుగములో ఉన్నామని వినికిడి. త్రిపుటకముల బోధ యొకటి, ఖురాన్ బోధ మరొకటి, బాబాలు, స్వామీజీల బోధ యింకొకటి – గాని అనాధి నుండి భూమి పుట్టనది మొదలు నేటి వరకు దేవుని వాక్యము ఘోచించుచునేయున్నది. ఆకాశముగతించును భూమి గతించును గాని నామాటలు ఎన్నడును గతించవు – దేవునిమాట వాక్యము సత్యము. లూకా సువార్త రెండవ అధ్యాయములో దేవుని దూత చెప్తారు "దేవుని సంభవాలు వాటి వాటి కాలమున జరుగును కాని నీవు వాటిని నమ్మలేదు గాన నీవు మాటలాడకుందువు" సంవత్సరములు, యుగములు, తరములు, కాలమును సూచించుచున్నవి. దేవుని వాక్యము యుగములలోను తరములలోను మరుగుచేయబడియున్న మర్మము" – కొలస్సీ 1:26.

యుగాంతము ఒక మర్మము దానిని మానవులు సృష్టముగా తేదీలలో చెప్పజాలరు – అప్పుడప్పుడు వాతవరణ పరిశోధన కేంద్రము వారు రానున్న 24 గంటల్లో ............అని ప్రకటన యిస్తారు గాని మేఘవృతం ఉండదు వర్షం రాదు వారు ప్రకట చేయని సమయల్లో కుంబవర్షాలు వస్తాయి. యిదీ విజ్ఞాన శాస్త్రము – విజ్ఞాన శాస్త్రము చాలామంచిదే గాని అంతకంటే విజ్ఞత చాలా మంచిది.

1కొరింధి 10:11లో "యుగాంతము" అను పదము చూస్తాము. ప్రస్తుతమున్న ప్రపంచము నిత్యమైనది కాదని అంతమై పోవునదని బైబిలునందు అనేక సూచనలు కలవు – మత్తయి 13:39,40,49, 24:3, 28:20, 1యెహాను 2:18, మొదలగునవి. ఈ ప్రపంచము అగ్ని చేత లయమగునని బైబిలు బోధయై యున్నది. 2పేతురు 3:10, యేసుక్రీస్తు యెరుషలేము నాశనమునకు సంబంధంగా ఈలోకాంతమును గూర్చి తెల్పెను మత్తయి 24, మార్కు 13, లూకా 21 అధ్యాయము. అపోస్తులులబోధలో 1ధెస్సలోనీయుల 4:16, 5:3, 1యెహాను 3:18, ఆ యుగాంత కాలము ఎప్పుడో ఎవ్వరికి తెలియదని బహు తేటగా బోధించిరి 2ధెస్స 2:1–8, 2పేతురు 3:8, మార్కు 13:22 ప్రస్తుతమున్న భూమ్యాకాశములు గతించిన పిమ్మట వాటిలో నుండి క్రొత్త ఆకాశము క్రొత్త భూమియు ఏర్పడును యెష్షయ 65:17, 66:22 2పేతురు 3:13 ప్రకటన 21:1–27. యుగము దీర్ఘకాలమునకు సూచన, నిరంతరము తరతరములను మాటలు యుగయుగములను సూచించును యుగాంతమును ముందే ప్రభువైన యేసు ఈ లోకమునకు వస్తారు. 2011 సం॥రముల క్రితము "ఆయన సశరీరుడుగా ప్రత్యక్షమాయెను. 1తిమోతి 3:16 ఆయన లోకమునకు తీర్పు తీర్చుటకు వచ్చుచున్నాడు – లోకము దాని యాశలు గతించును – వస్తానని చెప్పివెళ్లిన యేసు మరలా రాకుండా మానడు – యెహాను 14:1–2 పాపులను రక్షించుటకు కీస్తు యేసు లోకము నకువచ్చెను, యిప్పుడు పరిశుద్ధలను కొనపోవుటకు మారలా వచ్చుచున్నాడు, ఆయన యందు విశ్వాసముంచు ప్రతివాడును నీతిమంతునిగా తీర్చబడును మరియు నిత్యజీవము పొందును. లోకాంతము, యుగాంతమునకు ముందు సర్వ సృష్టికి తీర్పు తీర్చబడాలి.

14లో

# ఇదేం తర్జుమా!

## అరుపులు, కూతలు కూడా తర్జుమాయేనా?

చాలామంది బోధకులు తెలుగువచ్చినా ఇంగ్లీషులోనే బోధిస్తారు. దాన్ని తెలుగులోకి తర్జుమాదారులు తర్జుమా చేస్తుంటారు. బోధకుడు 'అల్లెలూయ' అంటాడు.. వెంటనే తర్జుమాదారుడు కూడా 'అల్లెలూయ' అనుట చానళ్లలో చూడగలుగుతున్నాం. మీటింగుల్లోను చూస్తున్నాం. 'అల్లెలూయ' కు 'అల్లెలూయ' తర్జుమా పదమా? బోధకుడు అల్లెలూయ అంటే తర్జుమాదారుడు అల్లెలూయ అనుట అవసరమా? అల్లెలూయ అనుపదం ఎరుగని క్రైస్తవులుంటారా? అలాగే బోధకుడు ఒక్కోసారి 'పిల్లికూతలు' 'రకరకాల అరుపులు' అరుస్తుంటాడు. అప్పుడు తర్జుమాదారుడు కూడా అవే కూతలు, అరుపులు అరుస్తుంటాడు. అదేదో తర్జుమా చేయబడిన భాషలాగ! ఇది గొప్ప చోద్యంగా అనిపిస్తుంది. ఇది చూచిన క్రైస్తవేతరులెందరో రకరకాలుగా మాట్లాడుకుంటూ నవ్వుకుంటున్నారు. తమ చుట్టుప్రక్కల నున్న క్రైస్తవులను ఈ విషయమై ప్రశ్నిస్తూ ఇదేం తర్జుమా? అంటున్నారు. అరుపులకు, కూతలకు కూడా తెలుగులో తర్జుమాలుంటాయా? ఉంటే అచ్చు అలానే ఉంటాయా? అని ఆశ్చర్యం వెలిబుచ్చుతున్నారు. ఇంగ్లీషులో బోధించు బోధకులారా ఈ విషయాన్ని కాస్త గమనించండి. మీ తెలుగు తర్జుమాదారులకు చెప్పండి.

# యుగసమాప్తి

## END OF THE WORLD

(13వ పేజీ తరువాయి...)

చెఱకు పొలాలు క్రొత్తవి వేసే ముందు పాత పొలం అంటించి తగుల బెడ్తారు కదా! అలాగే క్రొత్త యిల్లు కట్టి పాత కట్టడాలు పడగొట్టి నూతన భవనము నిర్మిస్తారు అలాగే యేసుప్రభువు అన్నారు – క్రొత్త ఆకాశము క్రొత్త భూమి కొరకు కనిపెట్టుడి, వాటియందు నీతినివశించును. 2పేతురు 3:13.

యేసు వారితో ఇట్లనెను – ఎవడను మిమ్మును మోసపరచకుండ చూచుకొనుడి. అనేకులు నా పేరట వచ్చి నేనే క్రీస్తునని చెప్పి పలువురిని మోసపరచెదరు. మరియు మీరు యుద్ధములను గూర్చియు యుద్ధ సమాచారములను గూర్చియు వినబోదరు; మీరు కలవలపడకుండ చూచుకొనుడి. ఇవి జరుగవలసి యున్నవిగాని అంతము వెంటనే రాదు. జనముమీదికి జనమును రాజ్యముమీదికి రాజ్యమును లేచును. అక్కడక్కడ కరవులును భూకంపములును కలుగును; ఇవన్నియు వేదనలకు ప్రారంభము. అప్పుడు జనులు మిమ్మును శ్రమల పాలుచేసి చంపెదరు; మీరు నా నామము నిమిత్తము సకల జనములచేత ద్వేషింపబడుదురు. అనేకులు అభ్యంతరపడి, యొకనినొకడు అప్పగించి యొకనినొకడు ద్వేషింతురు. అనేకులైన అబద్ధ ప్రవక్తలు వచ్చి పలువురిని మోసపరచెదరు. అక్రమము విస్తరించుటచేత అనేకుల ప్రేమ చల్లారును. అంతమువరకు సహించినవాడెవడో వాడే రక్షింపబడును. మరియు ఈ రాజ్య సువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును. అటుతరువాత అంతము వచ్చును. కాబట్టి ప్రవక్తయైన దానియేలు ద్వారా చెప్పబడిన నాశనకరమైన హేయవస్తువు పరిశుద్ధస్థలమందు నిలుచుట మీరు చూడగానే – చదువువాడు గ్రహించు గాక. యూదయలో ఉండువారు కొండలకు పారి పోవలెను. మిద్దెమీద ఉండువాడు తన యింటిలో నుండి ఏదైనను తీసికొని పోవుటకు దిగకూడదు. పొలములో ఉండువాడు, తన బట్టలు తీసికొని పోవుటకు ఇంటికి రాకూడదు. అయ్యో, ఆ దినములలో గర్భిణులకును పాలిచ్చువారికిని శ్రమ. అప్పుడు మహాశ్రమ కలుగును గనుక మీరు పారిపోవుట చలికాలమందైనను విశ్రాంతిదినమందైనను సంభవింపకుండవలెనని ప్రార్థించుడి. లోకారంభమునుండి ఇప్పటివరకు అట్టి శ్రమ కలుగలేదు, ఇక ఎప్పుడును కలుగబోదు.

ఆ దినములు తక్కువ చేయబడకపోయిన యెడల ఏ శరీరము తప్పించుకొనడు. ఏర్పరచబడినవారి నిమిత్తము ఆ దినములు తక్కువ చేయబడును. ఆ కాలమందు ఎవడైనను – ఇదిగో క్రీస్తు ఇక్కడ ఉన్నాడు, అక్కడ ఉన్నాడు అని చెప్పినయెడల నమ్మకుడి. అబద్ధపు క్రీస్తులును అబద్ధపు ప్రవక్తలును వచ్చి, సాధ్యమైతే ఏర్పరబడిన వారిని సహితము మోసపరచుటకై గొప్ప సూచక క్రియలను మహాత్కార్యములను కనబరచెదరు. ఇదిగో ముందుగా నేను మీతో చెప్పియున్నాను. కాబట్టి ఎవరైనను వెళ్లకుడి – ఇదిగో లోపలి గదిలో ఉన్నాడని చెప్పినను నమ్మకుడి. మెరుపు తూర్పున పుట్టి పడమటివరకు ఎలాగు కనబడునో అలాగే మనుష్యకుమారుని రాకడయు నుండును. పీనుగు ఎక్కడ ఉన్నదో అక్కడ గద్దలు పోగవును. ఆ దినముల శ్రమ ముగిసిన వెంటనే చీకటి సూర్యుని కమ్మును, చంద్రుడు కాంతిని ఇయ్యడు, ఆకాశమునుండి నక్షత్రములు రాలును, ఆకాశమందలి శక్తులు కదలింపబడును. అప్పుడు మనుష్యకుమారుని సూచన ఆకాశమందు కనబడును. అప్పుడు మనుష్యకుమారుడు ప్రభావముతోను మహామహిమతోను ఆకాశమేఘారూఢుడైవచ్చుట చూచి, భూమిమీద నున్న సకల గోత్రములవారు రొమ్ము కొట్టుకొందురు. మరియు ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును. వారు ఆకాశము యొక్క ఈ చివరనుండి ఆ చివరవకు నలుదిక్కులనుండి ఆయన ఏర్పరచుకొనినవరిని పోగుచేతురు. అంజూరపు చెట్టును చూచి ఒక ఉపమానము నేర్చుకొనుడి. అంజూరపుకొమ్మ లేతదై చిగిరించునప్పుడు వసంత కాలము యింక సమీపముగా ఉన్నదని మీకు తెలియును. ఆ ప్రకారమేన మీరీ సంగతులన్నియు జరుగుట చూచునప్పుడు ఆయన సమీపముననే, ద్వారముదగ్గరనే యున్నాడని తెలిసికొనుడి. ఇవన్నియు జరుగువరకు ఈ తరము గతింపదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలు ఏ మాత్రమును గతింపవు. అయితే ఆ దినమును గూర్చియు ఆ గడియనుగూర్చియు తండ్రి మాత్రమే (యెరుగును) గాని, యే మనుష్యుడైనను ఎరుగరు. నోవహు దినములు ఎలాగుండెనో మనుష్యకుమారుని రాకడయును అలాగే ఉండును. జలప్రళయమునకు మందటి దినములలో నోవహు ఓడలోనికి వెళ్లిన దినమువరకు, వారు తినుచు త్రాగుచు పెండ్లిచేసికొనుచు పెండ్లికిచ్చుచునండి, జలప్రళయమువచ్చి అందరిని కొట్టుకొనిపోవు వరకు ఎరుగకపోయిరి; అలాగుననే మనుష్యకుమారుని రాకడ ఉండును. ఆ కాలమున ఇద్దరు పొలములో ఉందురు, ఒకడు తీసికొనిపోబడును ఒకడు విడిచి పెట్టబడును. ఇద్దరు స్త్రీలు తిరుగలి విసరుచుందురు, ఒకతె తీసికొని పోబడును, ఒకతె విడిచిపెట్టబడును. కావున ఏ దినమును మీ ప్రభువు వచ్చునో మీకు తెలియదు గనుక మెలకువగా నుండుడి. ఏ జామున దొంగవచ్చునో యింటి యజమానునికి తెలిసియుండినయెడల అతడు మెలకువగా ఉండి తన యింటికి కన్నము వేయనియ్యడని మీరెరుగుదురు. మీరునుకొనని గడియలో మనుష్యకుమారుడు వచ్చును గనుకనే మీరును సిద్ధముగా ఉండుడి. యజమానుడు తన యింటివారికి తగినవేళ అన్నము పెట్టుటకు వారిపైన ఉంచిన నమ్మకమైనవాడును బుద్ధిమంతుడు నైన దాసుడెవడు? యజమానుడు వచ్చినప్పుడు ఏ దాసుడు ఈలాగు చేయుచుండుట అతడు కనుగొనునో ఆ దాసుడు ధన్యుడు. అతడు తన యావదాస్తిమీద వాని నుంచు వని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. అయితే దుష్టుడైన యొక దాసుడు – నా యాజమానుడు అలస్యము చేయుచున్నాడని తన మనస్సులో అనుకొని తన తోడి దాసులను కొట్ట మొదలుపెట్టి, త్రాగుబోతులతో తినుచు త్రాగుచునెంటె. ఆ దాసుడు కనిపెట్టని దానములలోను వాడనుకొనని గడియలోను వాని యజమానుడు వచ్చి, వానిని నరికించి వేషధారులతో కూడ వానికి పాలు నియమించును. అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు నుండును.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు — ఎవరు తెలివి గలవారు?

లోకంలో రెండు వర్గాల వ్యక్తులున్నారు. తెలివిగలవారు, తెలివిలేనివారు. తెలివిగలవారు ఇళ్లు కట్టుకొనేటప్పుడు పునాది మీద దృష్టి నిలుపుతారు. గట్టిగా రాతి పునాది వేసుకుంటారు. ప్రచండ వర్షం కురిసినా, వరదలు వచ్చినా, తుఫాను ప్రభంజనం ప్రబలంగా వీచినా ఆ ఇళ్లు చెక్కు చెదరవు. తెలివిలేనివారున్నారు, వారికి పునాది పై నమ్మకం ఉండదు. మట్టి, ఇసుక పునాది మీద ఇళ్లు కట్టుకుంటారు. నిపుణుల సలహా వినరు. వర్షాలు వచ్చి, వరదలు వచ్చి, తుఫాను గాలులు వీచగానే అలాంటి ఇళ్లు కుప్పకూలిపోతాయి. దేవుడి మాటలు విని తమ గృహాలను స్వర్ణమయం చేసుకుని ప్రశాంతంగా బ్రతికేవారు మొదట వర్గం. దేవుడు లేడు, దయ్యం లేదు అనుకునే వాళ్లు తమ స్వగృహంలో నరకాలు సృష్టించుకుని అశాంతితో బ్రతికే రెండక వర్గం వారు. ఎవరు తెలివిగలవారు?

ఇది యేసు చెప్పిన సామ్యం. ఇళ్లు అంటే నిజంగా ఇళ్లుకాదు ఆయన బోధలన్నీ ఇలా ఉంటాయి. చదివితే తెలుస్తుంది. చదవాలనుకొనే వారికి "క్రొత్త నిబంధన" అనే 241 పేజీల పుస్తకం ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

—— ఇదీ అడ్రసు ——

పోస్ట్‌బాక్స్ నెం.608, సీతమ్మధార, విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

పత్రికలు, పేపర్లు మరేవైనాసరే జీవిత చందాలు అడగరాదని **'క్రైస్తవనాడు' చెప్పిందే నిజం** అందుకు బైబిలే మాకు ఆధారం. అలా అడిగినవారు దొరికినకాడికి దొరికినంత దండుకుందామని అనుకుంటున్న వారే. అందులో ఎటువంటి సందేహం అక్కర్లేదు.

# 'క్రైస్తవనాడు' లో జనరల్ న్యూస్ ఎందుకు?

ఇప్పటికెందరో నన్నిలా ప్రశ్నించారు. జనరల్ న్యూస్ ఇచ్చేటప్పుడు కూడా ఎంతో నిబద్దత కన్పరుస్తుంది 'క్రైస్తవనాడు.' పక్షపాతం ఏకోశానా ఉండదు. క్రైస్తవుల్లో ఎందరు ఇతర న్యూస్‌పేపర్లు చదవట్లేదు చెప్పండి? మరెందరు టి.వి.ల్లో వార్తలు చూడట్లేదు? వార్తలు తెలుసుకొనుట తప్పుకాదు. మన దేశంలో జరుగుతున్నవి తెల్సుకోవాల్సిన అవసరం క్రైస్తవులకు లేదంటారా? లోకంలో జరిగేది ఇతరత్రా తెలుసుకొనేకంటే 'క్రైస్తవనాడు' ద్వారా తెలుసుకుంటే తప్పేంటి? ఆలోచించాలి. క్రైస్తవనాడు భారతప్రభుత్వ ఆమోదం (ఆర్.ఎన్.ఐ.) కలిగుంది కాబట్టి జనరల్ న్యూస్ కూడా పాఠకులకు తెలుపుతుంది. జనరల్ న్యూస్ మనకెందుకండీ అంటూ మాట్లాడేవారు బైబిల్లో ఎంత జనరల్ న్యూస్ ఉందో తెలియనివారే. దేవుడు తన సేవను జ్ఞానయుక్తంగా చేయమన్నారే గాని మూఢభక్తి కన్పరుస్తూ చేయమనలేదు. అనుభవజ్ఞానం చొప్పున లేఖనాలు మరింతగా అర్థం చేసుకోవచ్చు. అనుభవం ఈ 'లోకంలోనే' వస్తుందన్నది గమనార్హం. అందుకే 'క్రైస్తవనాడు'లో ఈ లోక మరియు పరలోక వార్తలు!

(9వ పేజీ తరువాయి...)

## ఆధ్యాత్మిక కేంద్రం... అనుమానాలు!

ఆధ్యాత్మిక కేంద్రం ధనానికి నిలయంగా మారడమేనన్నది సత్యదూరం కాదు. ఆధ్యాత్మిక నాయకులకు వచ్చిన సొమ్ము భక్తుల భూరి విరాళాలే! విరాళాలు ట్రస్ట్ ద్వారా ప్రజల అవసరాలు తీర్చేవిగానున్నప్పుడే ఆధ్యాత్మిక కేంద్రాలకు ప్రజల్లో సదభిప్రాయముంటుంది. అన్నీ పరిత్యజించిన వారే ఆధ్యాత్మిక నాయకులుగా మంచి గుర్తింపు పొందగలరు. అట్టి వారికి ధనకనక వస్తువాహనాదులపై ఆసక్తి ఉండదు. వచ్చింది వచ్చినట్లే తోటివారికి సహాయ సహాకారాలందించుటకు ఉపయోగిస్తారు. ఉపయోగించాలి కూడా. ఇందుకు సాక్ష్యంగా అన్నమయ్య సంకీర్తనలను పాడుతున్న గాయని కొండవీటి .జ్యోతిర్మయి చౌదరి ఉన్నారని వింటున్నాం. వచ్చిన సొమ్ము వచ్చినట్లే సేవాకార్యక్రమాలకు వినియోగిస్తామని ఓ చానళ్లో ఆమే స్వయంగా చెప్పారు. అలా ఖర్చు చేస్తే తదుపరి కార్యక్రమాలెలా చేస్తారన్న ప్రశ్నకు అప్పుడొచ్చిన సొమ్ముతో అప్పటి కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. అలా తమ దగ్గర ధనాన్ని ఉంచుకోకుండా సేవాకార్యక్రమాలు చేస్తున్నామని ఆమె చెప్పారు. ఆధ్యాత్మికవేత్తలు, రకరకాల సేవలు చేస్తున్న వారు ఎప్పుడొచ్చిన సొమ్ము అప్పుడే ఖర్చు చేస్తుంటే ఇక వివాదాలకు తావెక్కడ? అక్రమాలకు, దోచుకొని దాచుకొనేందుకు అవకాశమెక్కడ?.

ఆధ్యాత్మిక సంస్థలపై ప్రభుత్వ పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం ఆయా సంస్థల తీరు తెన్నులను గమనిస్తుండాలంటున్నారు. ఆధ్యాత్మిక నాయకుల కాళ్లకు మ్రొక్కే సంస్కృతి ఉన్న మన దేశంలో ఇది సాధ్యమా అంటున్న వారూ లేకపోలేదు.

# రక్షణ టివి వారి 'అసలైన ప్రశ్న - సిసలైన జవాబు'

ఈ ఎపిసోడ్‌లో మునుపటి రోజుల్లో ఆరాధన ఏ రోజున చేయాలన్న ప్రశ్న వస్తే... రక్షణ టి.వి. డైరెక్టర్ జక్కుల బెన్‌హర్ అందులోకి మేము వెళ్లం. డాక్ట్రిన్స్‌కు సంబంధించిన ప్రశ్నకు జవాబు చెప్పలేమంటూ చేతులెత్తేసారు. కానీ అక్కడున్న జవాబులిస్తున్నాయన మాత్రం ఏదో జవాబిచ్చాం అన్న చందాన ముగించారు. దీన్ని బట్టి రక్షణ టి.వి. వారు అన్ని రకాల క్రైస్తవులను ఆకట్టుకోడానికే గాని సత్యాన్ని బయల్పరచేందుకు ముందుకు రారన్నది తేటతెల్లమైందన్న కాపర్లు అనేకమంది. వ్యాపారాత్మక దృక్పథాన్నే రక్షణ టి.వి. కన్పరచిందంటున్నారు కాపర్లు. ఆ మాత్రం దానికి ప్రశ్నలు వేయమనుట ఎందుకు? ప్రశ్నలంటే బైబిల్లోగల ప్రతి విషయాన్ని కూలంకషంగా ఎరిగేందుకేనన్నది రక్షణ టి.వి. వారెరురగా? అని ప్రశ్నిస్తున్నారు. దేవుని సేవ చేస్తున్నామంటూ చెప్పుకున్న వారెవరైనా దేవుని పక్షాన నిలబడాలి. సత్యమేంటో తెలిపాలి. అంతేగాని బతకనేర్చిన తనంతో పలాయనవాదం చూపరాదు. అంటున్న లేఖనాసక్తులకు రక్షణ టి.వి. వారు ఏం చెబుతారో?

## మరో తప్పుడు జవాబు

పరదైసు, పరలోకం గూర్చి వివరించమంటే ఆ రెండు ఒక్కటేనని తప్పుడు జవాబు ఇచ్చారు. ఎందుకంటే అక్కడ దేవుడు ఉంటారట! అందువల్ల అది పరలోకమేనని పరదైసును గూర్చి చెప్పారు. ఇది లేఖనాల ప్రకారం తప్పు. ఇలాంటి తప్పుడు జవాబులిచ్చువారిని 'రక్షణ టివి'వారు ఆహ్వానించుట కడుశోచనీయం. ఆ జవాబును అక్కడున్న మరో ఇద్దరు మరింత విశ్లేషించారు. తద్వారా మొదట జవాబు చెప్పిన వ్యక్తి జవాబు తప్పన్న భావన చూస్తున్న విశ్వాసులకు కలిగించారు. దీనంతటికీ సాక్షిగా 'రక్షణ టివి' డైరెక్టర్ జక్కుల బెన్‌హర్ అక్కడే ఉన్నారు. జవాబులిచ్చుటకు తగు సామర్థ్యం, లేఖనావగాహన గలవారిని తమ ఛానళ్లకు రప్పించుకొంటే అందరికీ మంచిదన్న అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి.

**పరదైసు, పరలోకానికి సంబంధించిన 'క్రైస్తవనాడు' త్వరలో వివరణ ఇస్తుంది.**

'లోకంలో' ఎవడో గొప్పోడు బోధించాడు కాబట్టి అదే సత్యమని భ్రమ పడకండి. 'లోకం'లో ఏ గొప్పోడూ లేఖనాలకంటే గొప్పవాడు కాదన్నది ఎరగండి. 'క్రైస్తవనాడు' జవాబుపై మీకెట్టి సందేహమున్నా ఉత్తరం వ్రాయండి. -ఎడిటర్

**క్రీస్తు నాడు వస్తుంటే దుర్భోధకులకు కలిగేది కలవరం.**
**క్రైస్తవనాడు నేడు దుర్భోధకులకు కలిగిస్తుంది కలవరం.**

**ఈలోకపు చదువులు డబ్బిచ్చి చదువుతున్నారు.. పరలోకపు (బైబిల్) చదువుకు మాత్రం డబ్బులిస్తే చదువుతున్నారు. ఇదెంత దౌర్భాగ్యం?!**

# CBCNC ఆస్తులు అమ్ముతున్నవారు చెడిపోతున్నారా?

దేవుని సేవకు నిస్వార్థంగా ఇవ్వబడినవే అవనిగడ్డ నుంచి ఇచ్చాపురం వరకున్న CBCNC ఆస్తులు. వాటిని అన్యాక్రాంతంగా, మోసంతో అమ్ముకున్న వారెందరో నశించారు. మరెందరో తమ తమ సాక్ష్యాలను, కుటుంబసాక్ష్యాలను పోగొట్టుకున్నారు. మరికొందరు తమ జీవితంలో దేవుని సేవకు ఉపయోగించాల్సిన అమూల్య సమయాన్ని పోలీస్‌స్టేషన్లు, కోర్టులకు తిరుగుతూ నిరుపయోగపరచుకున్నారు..కుంటున్నారు. దానంతంటికి కారణం..వారిపై దైవోగ్రత కుమ్మరింపబడుటయే అంటున్నారు దేవునియెడల భయభక్తులు కలిగిన క్రైస్తవులనేకులు. దేవుడిచ్చిన జీవితాన్ని, ధనాన్ని దేవునికై వాడాలి. తమ దర్పాలకు, విలాసాలకు, అక్రమంగా వాడుకొన్న వారందరూ చెడిపోయి నశించరా? అంటున్నారు. జీవంగల దేవుడు చూస్తూ ఊరకుంటారా? ఆయన దీర్ఘశాంతుడే గాని శాశ్వతశాంతుడు కాదని 'క్రైస్తవనాడు' ఎప్పట్నుంచో బయల్పరచిన వాక్యభావాన్నే గుర్తుచేస్తున్నారు. ఎవరూ చెడిపోవుట దేవునికిష్టం కాదు. అందువల్ల అట్టివారు మారుమనస్సు పొంది తమ తప్పులను దేవుని దగ్గర ఒప్పుకుని మార్పుచెందాలంటున్నారు. అక్రమంగా దేవుని ఆస్తులమ్మి సంపాదించినదాన్ని దేవుని సేవకై ఖర్చు చేయాలంటున్నారు. దేవుని సేవంటే అవసరానికి మించి చర్చిలు కట్టుట కాదు. కొందరిని మాత్రమే లక్షాధికారుల్ని చేయుట అంతకంటే కాదు. పనికిమాలిన సభలు పెట్టి తమ ఆధిక్యతను కనబర్చుట అసలే కాదు. సాటివారికి అవసరానికి తగినంత సాయం చేస్తూ వారి 'కుటుంబాలను' కట్టుటే దేవుని సేవంటే. అవును, మనందరి కుటుంబాలు సుఖసంతోషానందాలతో ఉండాలని దేవుని కోరిక, ఆయనకు 'మన కుటుంబాలు' అవసరం. బిల్డింగులు, సభలు కాదు. కుటుంబాలు దేవునిలో బలంగా ఉంటుంటే అవే ఇతరులకు దేవుని గూర్చి సాక్ష్యమిస్తాయి. దేవుడు అట్టి మనస్సు అందరికి దయచేయాలని ప్రార్థిస్తున్నాం.

**స్వస్థతావరము కలిగియున్నామంటూ చెప్పకొనేవారు, ప్రచారం చేయించుకొంటున్న వారు దైవద్రోహులే! దుష్టుని సంబంధులే!!**

(వివరణ తదుపరి క్రైస్తవనాడుల్లో...ఫాలో అవండి)

**'క్రైస్తవనాడు' లో మా కుటుంబీకులు దేవుని గూర్చి ఏం వ్రాసినా అవన్నీ సంచలనాలే! అంతకు ముందెవరూ వ్రాయని నిగూఢ విషయాలే! దేనికీ కాపీలు కావు. ఇది దేవుడు మాయెడల చూపుచున్న ప్రేమకు తార్కాణం. యేసుక్రీస్తు చూపుచున్న కృపకు నిదర్శనం. పరిశుద్ధాత్మునిగా ఆయనతో మా అన్యోన్యసహవాసానికి అక్షరసాక్ష్యం. అందునుబట్టి 'దేవునికి స్తోత్రము'. - బ్రదర్ వై.కనకరాజు**

గమనిక : 'క్రైస్తవనాడు' ద్వారాను, ఎడిటర్ బ్రదర్ వై. కనకరాజు ప్రసంగాల ద్వారాను మాత్రమే తెలియజేయబడిన అనేక ఆశ్చర్యకర సంగతులను చాలా మంది బోధకులు వాడుకొంటున్నారు. దాన్ని బట్టి సంతోషిస్తూ ఆయా వివరాలను తదుపరి సంచికల్లో నుంచి ఇవ్వదలచుకున్నాం.

RNI APTEL /2006/ 17980

★ వారి చెడుతనమును బట్టి వారిని సంహరించును, మన దేవుడైన యెహోవా వారిని సంహరించును



# చుట్టూ ఉన్న తొట్టిగ్యాంగే నాశనకారణం : బ్రదర్ పి.సతీష్‌కుమార్



హైద్రాబాద్, జూన్12 : కల్వరిటెంపుల్‌లో ఆదివారపు ఆరాధనలో బ్రదర్. పి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ మనలో అనేకమంది గొప్ప సేవకులనుకున్న వారు పడిపోయారన్నారు. అందుక్కారణం.. వారి చుట్టూ ఉన్న 'తొట్టిగ్యాంగే' నన్నారు. సేవలో బహుజాగ్రత్త కలిగి ఉండాలన్నారు. ప్రతి వారికి మంచి సలహాలిచ్చే స్నేహితులుండాలన్నారు. తమకోసం, తమ పరిచర్య ఘనంగా జరుగుటకోసం తపిస్తూ తగు సూచనలిచ్చు సేవకులైనా, స్నేహితులైనా కలవారే రాణిస్తారన్నారు. మీకు అటువంటి మంచి సలహాలిచ్చే వారున్నారా అంటూ హాజరైన వారిని ప్రశ్నించారు. తొట్టిగ్యాంగ్ మీ చుట్టూ లేకుండా జాగ్రత్తపడండన్నారు. వాక్య వివరణలో దానియేలును గురించి వివరించారు. అసహజమైన కోర్కె ఎంతటి నష్టాన్ని కలిగిస్తుందో వివరించారు. దేవుని కలిగుంటే మనం కూడా మన చుట్టూ ఉంటూ అసహజ ప్రశ్నలతో మనల్ని వేధించే వారినుండి తప్పించుకోవచ్చున్నారు. వారికి తగిన విధంగా జవాబిస్తూ అనేకులకు ఆదరణకరంగా జీవించొచ్చు అన్నారు. (మరిన్ని వివరాలు తదుపరి సంచికల్లో వస్తాయి).

**50 రూపాయల నుంచి 10వేలు వకు రకరకాల స్కీములను ప్రవేశపెట్టిన కల్వరి టెంపుల్. ఈ వివరణ జూలైలో.**

# హైద్రాబాద్ బిహెచ్ఇఎల్ యునైటెడ్ చర్చిలో సేవకుల సదస్సు





జూన్ 11, హైద్రాబాద్: బిహెచ్ఇఎల్ హౌసింగ్ కాలనీలో గల యునైటెడ్ చర్చిలో సేవకుల సదస్సు జరిగింది. చెన్నై నుంచి అపో. ఆమోసు జయరత్నం విచ్చేసి వాక్యం చెప్పారు. తర్జుమాను పాస్టర్ జాషువా (జీసస్ సేవ్స్ మినిస్ట్రీస్ హైద్రాబాద్) చేసారు. బాప్టిస్టు పాస్టర్లేగాక ఫెలోషిప్ వారెందరో పాల్గొన్నారు. ఈ ఫెలోషిప్ ప్రతినెల జరుగుతుందని కాపర్లు తెలిపారు. ప్రసంగీకులు అపో. ఆమోసు జయరత్నం మాట్లాడుతూ పిలుపు లేకుంటే నీ పరిచర్య చనిపోతుందన్నారు. మోషే తర్వాత పరిచర్య యెహోషువాకు దేవుడు అప్పగించారని గుర్తుచేసారు. మన సిద్ధాంతాల కోసం ప్రాకులాడినా ప్రయాసపడినా పరిచర్య జరిగించలేమన్నారు. అందరూ యేసు యొక్క పున:రుత్థానాన్ని చెబుతూ మాత్రమే పరిచర్య జరిగించాలన్నారు. అప్పుడు అందరి పరిచర్యా ఒకేలా ఉంటుందన్నారు.

## పావుర స్వరము - ఆరాధనాలయము




జూన్ 12, హైద్రాబాద్: చందానగర్‌లో పాస్టర్ జాన్‌దేవ్‌దాస్ ఆధ్వర్యంలో నడిపించబడుతున్న పావుర స్వరము - ఆరాధనాలయములో ఆదివారం ఆరాధన జరిగింది. ఆరాధనలో స్థానికంగానున్న పిల్లలు కూడా పాల్గొన్నారు. ఇదే ఆరాధనలో 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు,మంగమ్మ దంపతులు పాల్గొన్నారు. వాక్యాన్ని పంచుకున్నారు. ఎడిటర్ దంపతుల యెడల పాస్టర్ జాన్‌దేవ్‌దాస్ మరియు వారి కుమారుడు చూపిన ప్రేమాదరణలను బట్టి వారికి ఎడిటర్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు దినాల్లో పరిచర్య ఘనంగా సాగేందుకు ఒకరి సహకారం ఒకరు పొందాలని తద్వారా దేవుని నామం మరింత ఘనపర్చబడాలని ఎడిటర్ దంపతులు భావిస్తున్నారు. పాస్టర్ జాన్‌దేవ్‌దాస్ మరియు వారి కుటుంబాన్ని ఎడిటర్ దంపతులు తమ కుటుంబ ప్రార్థనలో గుర్తుచేసుకుంటున్నామని చెప్పారు.

## ఆధ్యాత్మిక ఆనందోత్సవాలు




జూన్ 11, శేరిలింగంపల్లి : స్థానిక డాక్టర్స్ కాలనీలో గల గుడ్‌షెపర్డ్ లూథరన్ చర్చిలో జూన్ 10,11,12 తేదీల్లో 'ఆధ్యాత్మిక ఆనందోత్సవాలు' జరిగాయి. సంఘకాపరి జి.సి.ఆర్. అరుణ్ రావు, జి.యం. క్యాత్రిన్ దంపతులు మరియు సంఘసభ్యులు ఈ కూడికలను జరిపారు. ప్రసంగీకులుగా విశాఖపట్నం నుంచి పి. శ్యామ్ కుమార్ వచ్చారు. ఈయన విశాఖలో ఎ.పి. థియోలాజికల్ బైబిల్ కాలేజీ నడుపుతున్నారు. సంఘవిశ్వాసులు, కాపరి స్నేహితులు హాజరయ్యారు. వాక్యం తర్వాత డా. శ్యామ్‌కుమార్ తన ఆధ్వర్యంలో నడిపింపబడుతున్న బైబిల్ కాలేజీని గురించిన సమాచారం వారికి తెలిపారు.

**Oxford High School**




**Admissions Are Open**

Principal : **Shiva Kumar Patil**

B.Sc., B.Ed., M.A. (Psy)



**అడ్మిషన్లు ప్రారంభమైనవి**

2011 సం॥కు గాను ఆంధ్రప్రదేశ్ బెస్ట్ స్కూల్ అవార్డు పొందిన

**శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్**

అత్యాధునిక సౌకర్యాలతో
నేటికి సాటిలేని విజయాలతో
గత 4 సంవత్సరాలు పూర్తిచేసుకొని
5వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా
పాఠశాలను ఆదరిస్తున్న
సదాశివ పేట పట్టణ ప్రజలకు
ధన్యవాదాలతో...

మీ శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్

ప్రధానోపాధ్యాయులు
**శ్రీ బి.వి. శ్రీరామశర్మ**



*లోకోక్తులు :* ✳ బాగా తినడం ద్వారా మానవుడు బలిష్టుడైనట్లే బాగా చదవటం ద్వారా వివేకవంతుడు అవుతాడు. - *జెరిమి కోలెరిల్*

✳ శ్రేష్టమైన రత్నమువలే నీతి బోధించిన పద్యం ఒకటైననూ చాలు -*యోగి వేమన*

✳ ప్రతిభ గనిలోని బంగారం వంటిదైతే, తెలివి ఆ బంగారాన్ని బయటకు తెచ్చే కార్మికుని వంటిది. -*బ్లెస్సింగ్ టన్*

**విశ్వమంతటిలో విశ్వాసం గొప్పది.**

*-రెవ. క్రిష్టోఫర్ బోడ డైరెక్టర్, బైబిల్ టి.వి.*




★ నీ శత్రువులు యెహోవా, నీ శత్రువులు నశించెదరు చెడుపనులు చేయువారందరు చెదిరిపోవుదురు

*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*